సందియించుచుందురు. ఎట్టిసతీమణికిఁగాని యీరీతిఁ బురుషుల బుద్ధిభావంబు సందియించుట సహజముగనున్నది. కావునఁ బురుషులును దత్సందేహనివారకముగ మాటలాడుచుందురు. నాప్రయాణంబునకు నిజముగు కారణంబుఁ దెలిపెద.

చ॥ అలివరా! వింధ్యవాటిఁ దనరారు గిరీశుని దేవళమ్మునన్
రతిసతిరూపా, భుజంగకులరామయొ, నాఁ జెలువొందునారి, సం
తతము సతీపతిస్మరణతత్పరయై, యతిచిత్రగానసం
గతి భువనైకమోహినిగఁ గ్రాలుచునున్నది, చూడఁబోయెదన్॥

ప్రాణసతీ- ఆచాన యనూనగాన నైపుణ్యంబిజ్ఞగా నెందునుఁ గాననని మనయాస్థానగాయకశిఖామణి రాగేశ్వరుఁడుసైతము పలికెను. ఆసతీమణి దేశకోశంబులు కులనామంబు లెవరికిని దెలియవఁట. దివ్యస్త్రీయని జనులాడెదరు.

సంధ్యావళి— మనోహరా: ఆపాలఁతి పొగడికనామనంబుఁ బొగలించుచున్నది.

చం॥ ఘనముగ మీయభీష్టమునుగంటిని; వింటిని వార్తలన్నియున్,
వనితను నేను మార్పులకవచ్చునె మోలినునిల్చి, మీమనం
బునకు విశుద్ధరీతి? నటు బోలదటంచని మానమూన, నా
మనమునకున్ విరుద్ధముగు, మాన్యచరిత్ర! మదిన్ దలంకవన్॥

నాథా- ఆదివ్యస్త్రీ చరిత్రవిని విస్మయాధీనమానసనై ధీతిల్లుచున్నాను.

దుష్టాంగ—చం॥ సువతిరో యీగుణంబులు వసుంధరసుందరులందు సాజమే
గద; పటుధీరచిత్తులను గాంతలచేష్ట కలంప నేర్చునే?
వలువుకుభీతి ప్రాణసతి; వారిజనేత్ర యనూనగానసం
పదనినవచ్చెదన్ శీఘ్రముగా నెలఁతిక్కు ప్రాణమా॥

హరసాక్షిగ నే కట్టినందియంబు నువలదు. కాలికి గిలిగింత కలుగనేర్చు
నే? ధీరస్వాంతుని నారి కలంపనేర్చునే! ఎలయూ సందియంబు? వైళం
బె వచ్చెద. సెలవిమ్ము.

సంధ్యావళి — నాథా! చనువిచ్చి మచ్చికతో మాటలాడుచున్నవారు కా
వున నేను బదులిడ సాహసించెద. నేను స్త్రీని. అయినను స్త్రీజాతి
మద్గుణంబులు గణింపక తప్పదు. సృష్టికి ప్రథమంబుననే మాయ ప్ర
కృతియను నామంబునం బ్రఖ్యాతికెక్కెను. ఆప్రకృతియే స్త్రీరూ
పము. మాయాప్రకృతికి లోఁబడని పురుషుఁడు పుడమిని లేడు.
ఎంతటిధీరస్వాంతుఁడైనను నారిని మించినవాఁడు కాఁడు మారుని
జయించినవాఁడు కాఁడు. విశ్వామిత్రుఁడు ధీరస్వాంతుఁడు కాఁడా?
పరాశరుఁడు బ్రహ్మవేత్త కాఁడా? వారివీరి ననఁనేల సర్వప్రపంచ
కారణభూతుఁడగు పంచాననుఁడు దురితేభపంచాననుఁడు పంచశ
రుని వంచనలకు లోఁబడఁడా?

సీ॥ పున్నాగచిత్రాగమలను ఛేదింపఁగ గండ్రగొడ్డలిగాద, కలికిపలుకు?
ఆగమతత్వవిద్యాచంద్రికను గప్పు కాలమేఘము గాద కాంతకొప్పు?
ప్రాగ్జన్మకృత పుణ్యపక్వతతో హారములై పరిణమించుటగాద తరుణికుచము?
నిశ్చలహృదయాంబునిధినిఁ గదల్చెడు మారుతాకృతి కాద మగువ తెగువ?

గీ॥ భవ్యతాపసజన ధైర్యపర్వతముల
పాలి పవిధార లతివల భావహావ
విభ్రమవిలాస వీక్షణవిభవగతులు,
కానఁబడయనమ్ము వదలుమా కాంత! యిపుడు॥

తారిణికాంత: ఆస్త్రీ దివ్యవనిత యనుటయే చాలును నాధైర్యమ్ము
నగలించుటకు. ఆస్త్రీ గానవిద్యానైపుణియే చాలును మిమ్ములోఁ
గొనుటకు. దివ్యస్త్రీ భూలోకంబున సంచరించుటకు మహాకార

ణం బుండక తప్పదు. ఆకారణ మగోచరంబు కావున నట్టిదేవతా రహస్యములఁ దెలియనమకట్టుట సాహసము.

రుక్మాంగ—నాథ! పురుషులు దృఢమానసులు. వారిసంకల్ప విరుద్ధముగ స్త్రీలుపలుకుచుంట ధర్మంబుగాదు.

సంధ్యావళి—నాథా! క్షేమముగఁ బోయిరండు. నాపైదయయుండ నిండు.

రుక్మాంగద—నాథ! నాపలుకులకు మనసు నొచ్చెనా యేమి? నిన్ను నో నాడ నేనాడిన మాటకాదు నీవుపతివ్రతా శిరోమణివి. సర్వధర్మం బులు కరతలామలకంబుగఁ గఱచినదానవు! ప్రాణప్రియా! మనబా లుండు ధర్మాంగదుండు నీకైకాచియుండును పొమ్ము. నేను వాలస్యం బుచేయక త్వరలో మరలివచ్చెద.

నిష్క్రమము.

తృతీయాఙ్కము.

తృతీయరంగము.

వింధ్యాటవి - భీమేశ్వర దేవాలయము.

మోహిని - రుక్మాంగదుఁడు,

మోహిని.—ఆహా! నేను నా తండ్రియగు నంబుజగర్భుని యానతిచే నీవింధ్యాటవిఁ జేరితి. ఇష్టకామేశ్వరుని భజించుచున్నదానను. అయినను నాయభీప్సితంబీడేరదాయె. ఆరుక్మాంగద సార్వభౌముఁడు రాఁడాయెను. యువతి యౌవనలావణ్య సంపూర్ణవాహిని నీఁదునపుడు పురుషసంయోగంబను తెప్ప లేనిచో క్షేమముగ దరిఁజేరఁగలదా? ఈలోచనయుగళపర్వముగ నారాజనుపర్వేశుని నేనెపుడు గన్నులారఁగని, మనసారఁ గౌఁగలించి సుఖంతునోగదా? ఆసార్వభౌమునిఁజేరని నాశరీర మతిభారము.

ఉ। తమ్ములు పుండరీకములు, చందలు మాలలు, శీతవాతపో
తమ్ములు దుష్ప్రభంజన విధమ్ములు, శాతశిలీముఖమ్ములా
తుమ్మెదచాలు, చందురుఁడు దోఁచు పుగామయె, తాళనక్కటా?
నెమ్ములుపోశిఖుల్, భువిని నేతలసంగతిలేని నాతికిన్.

అయ్యో! ప్రపంచంబున సతీపతులుగదా సార్థకనామధేయులు. వాగర్థంబులరీతిఁ, జంద్రచంద్రికలంబలె, శరీరప్రాణంబులభంగి, రసభావసామ్యంబున, బుష్పామోదంబురీతి, నభేదానుకూలానుగతులై యున్నఁగదా దాంపత్యసుఖమ్ముగలుగును. ఆహా! ఆట్టి మహానుభావుఁడు నాకెపుడు దొరకునో? నన్నెపుడువరించునో? నన్నెపుడు భార్యగాఁ భరించునో తెలియకున్నది. నేనిచట నూరకయుండిన నన్నాసార్వభౌముం

జేటు చూచును? ఈ యిష్టకామేశ్వరు నీదినంబున మనసారఁ బూజించి నుతించి విదిశాపురి ప్రాత్యంబు జేరెద.

(కామేశ్వరలింగము సరసంజని. నమస్కరించి.)

శా॥ కంకేకాల, కృతాంతగర్వమథనా, గర్వారినిర్వాపకా,
కుంతీభూత సమస్తదైత్యవిభవా, కోటీరశైవాల్పకా,
కంఠీహస్తసఖా, హిమాద్రిజసుఖా! గంధేభచర్మాంశుకా,
కంఠాహార భుజంగపాలక, హరా, కాత్యాయనీనాయకా.

ఈశానా! రజతాచలస్థానా! గజచర్మవసనా! శ్రితార్తివిఖండనా! నిశాటవిపాటనా! పార్వతీహృదయేశా! భవవినాశా! ఈశా, నీపాదారవిందంబులకు వందనంబు లర్పించెద. నాయభీష్టంబు నెరవేర్ప నినుఁ దప్ప నాకు వేఱుశరణంబు లేదు. ప్రణతవత్సలా! ఆ భూపాలు నీఁజూపి ననురక్షింపుము. సురసంయమిపాలా! ఈయిల నేనుందువరకు ననుబాలింపుము.

రా గ మా లి క.

సీ. కేదారవాస! నాకేదారి, జ్యావారుఁ డేదారి రాఁ డాయె నేమికతము?
మోహనాంతక! ముద్దుమోహనాంగునిఁజూపి మోహినీహృద్వీధి ముదముఁగూర్పు
కల్యాణనీరధీ! కల్యాణములను సాకల్యంబుగానిచ్చి కరుణగనుమ,
అరభీతిప్రతీకార, శుభంకర, యూరాజురాకకు దారిఁజూపు.

గీ. తోడి నీవయి భూవిభుఁదోడితెమ్ము,
కన్నడను బాపువాఁడు నీకన్న వేఱు?
సహనఁగావను నిస్తులసహనగహన,
భైరవస్తుత్య, భైరవీప్రాణనాథ,
సురటివిసరెద సుమనసభృదనీప.

(నతులొనరించి వీణవాయించుచుండును.)

(రుక్మాంగదుని ప్రవేశము.)

రుక్మాంగదుఁడు;-(దూరముననిలిచి గానంబువిని మోహినినివీక్షించి.)

ఉ. అల శక్తిత్రయవర్ణభావగరిమం బాళించి, ప్రాగ్జన్మపూ
జల ప్రాబల్యముచే సఖీమణి శిరోజాతంబు శైవాలంబయెన్,
ఫలియించెన్ మృదులాధరంబరుణమై, బాగొప్పె లోకేక్షణం
బులు ధావళ్యభరంధరారుచుల సొంపూనె బెంపుం జూపట్టుచున్.

(విస్మయంబు నభినయించి) ఆహా! ఈ కళావతి యా కళానిధి షోడశక
ళలనుమించిన నవీననిర్మల నిశ్చంచలకళయో? ఈ తరుణి యా పంచ
శరుని శరపంచకమునుమించి ప్రాంచితరుచుల భాసించు నూతనశర
మో? మరుఁడు కరసానబట్టి మెఱుపుపెచ్చించిన వరపుత్త్రికయో?
శృంగారవిలాసలావణ్యరససారమున నచ్చొత్తించిన బంగరుప్రతిమ
యో? పసిఁడినీటితేటలఁ బలుమాఱుఁబులుగడిగిన మోహనాస్త్ర
మో? తెలియకున్నది. (ఇంచుకయాలోచించి.)
ఈకళావికలాకకుంతలను సృజించిన యజుని నైపుణ్యకలాపం బెంతనినేనం
తు, ఈనాగయాన, నాగాంగనయో, సురభామినియో, విద్యాధర
వరవర్ణినియో, రతీసతియో, సతియో, సరస్వతియో, యరుంధతియో,
సందేహముగనున్నది.

గీ. తుంటవింటచేగ, తుహినాంశునుసోగ
మెఱుఁగుడీగ మహిమమెఱయుసాఁగ
వెలయు నాగయాన, విలసిత చాఁదము
పావనంబుఁజూడ నద్భుతంబు.

ఈ మానినీమణి శరీరావయవసౌందర్యపరిమితి యంతయింతయనివర్ణిం
పనాతరమా? ఈ త్రిజగన్మోహిని సౌందర్యవదనంబు కమలాలయ
కళానదక్షంబు. ఈ మదనమోహనమంత్రాధిదేవత క్రేఁగంటిచూపు

తుంటవిల్తునితీపుతూపు. ఈ మానినీమదనమత్తతురంగ కను బొమలు వనజసాయకుని ధనుర్విభవములు. ఈ మోచాఫల మధురా ధర కెమ్మోవి చారుసుధారసస్రావి. ఈకందర్పవిజయైకఖడ్గలత కంఠ ము, మధురవోత్కంఠమగు కలకంఠ కంఠము. ఈ శృంగారరసాధిదే వత కేశజాలంబు, పురుషమృగబంధనైక నీలపాశజాలంబు.

సీ. అల మయూరమరాళ కలభ రాజములకు యానవైఖరిఁ జూపుఁ జానవడుపు,
శాతకుంభాంబుజ చారుకోరకచక్ర జాతిని నిరసించుఁ జన్నుఁదోయి,
మీనకేతన శరమీనసౌదామినీ చరితముమీఱు లోచనముసౌరు,
షట్పదశైవాల శక్రనీలోపల శ్రీలను మించెడు చికురరుచులు,

గీ. చంద్రశతపత్రముల నోముఁచాన మోము,
పక్వబింబతిరస్కారపటువి పెదవి,
కనకతిలకుసుమసుషమఁగేలికినాస
యింతిసౌందర్య మెంత నుతింతుమదిని.

ఈ సంపూర్ణపూర్ణిమాచంద్రవదనను, ఈ యాకర్ణాంతవిశాలలోచనను, ఈ డిండీర మందహాసను, ఈతరంగావళీ విలాసను, ఈ ముక్తాఫలాభి రామను మనసిజరాజరాజ్యరమను, రమణీలలామను భామను నేవదలి యొకయుడుఁగైన నిడఁజాల. కావున నే నిచటనే నిలచి యాచాన గా నరసాంబునిధిలో నాపీనుల నోలలాడించెద, (అనుచు మఱఁగున నిలుచును)

(నాటకురంజి - ఏకతాళము.)

పాట. శరణఁగావుమా - శరణుపార్వతీశ ।
నిరతము - నినుమది మఱవను - కనుము ॥ పల్లవి॥
తాతయాజ్ఞనెఱప - భూతలంబుజేరి ।
భూతలాధిపేత - నీతిలానఁగాన ॥౧॥
రాజరాజహిత - రాజజూటధారి ।
రాజసేవ్యమానా - రాజుఁజూపి బ్రోవు ॥౨॥

రుక్మాంగ:—ఈ వక్త్రాబ్జాభ్యాసూదావహ, ఈమురంబాకారవు. ఈమోక్ష
యా శశిశేఖరునిఁగూర్చి కిన్నరకామినీ మధురగానాలాపము
ను నించెడు కలకంఠకుహూకార కలరవంబున గానాలాపము
చేయు నైపుణి విశ్వమోహనకరంబుగనున్నది.

చ. సురుచిర వృత్తభావపరిశోభిత మీరమణీకుచద్వయం
బదుదగు శోభకాంతిసుచిరాంచిత మీ రదనాంశుకంబు, బం
ధుర కుసుమవర్ణ భాగ్యపద పూర్వకామల్ చెలి పాదపద్మముల్
వరరుచిపారలాలితము వాగ్విభవంబు సుధానుపేయమై.

అదియేమిదో యీవనితనుఁ జూచినతత్క్షణంబె నాకనుఁగవ కనిమిషత్వంబు సిద్ధించెను. నాశరీరమెల్లఁ బులకాంకురమిషంబున ముద్భేదంబు లంకురించెను. తత్ప్రేమణకై శ్రమబిందువ్యాజంబున నానిరదజలంబు స్రవించెను. నాపాలిభాగ్యదేవత, నాపూర్వజన్మసుకృతఫలపాకము, నానోములపంట పరసకుఁబోయి యామదమత్తమరాళగామినిఁ గూడి, యాపికోదంచితస్వరనుఁ బల్కరించి, యా సారసవచన, సరసవచన రచనామృత సాగరవీచులలోఁ దేలెద (అనుచు వెళ్ళి మోహినిసరసఁజేరును). మానినీ! ఈవిజనప్రదేశమున నొంటరిగనుండు నీవెంతవు?

మోహిని;—అయ్యా! నీ వెవఁడవు? వనాంతరంబుల నింతు లేకాంతంబున సంచరించుతఱి వారిఁ జేరి పల్కరించుట సముచితమా?

రుక్మాంగ;—నారీమణీ! జలధివలయితధారిణీవలయంబు నేలు రుక్మాంగద భూపాలుఁడగు నేను మేదినీజనావనానుభావుఁడనై మదవదళిమాలికయద నత్వంబున సంచరించుచు నీ యిష్టకాముకుని భజింప నిచటికివచ్చి మార్గంబున నేయుడుకాఁజిందానన! నినుఁజూచితి; ఓ శరచ్చంద్రవక్త్రా! నీకులగోత్రంబులు నేఁ దెలియ నిచ్ఛయించితి. అర్హమనుసని నీవచనరచన సుధారసమ్ము నాచెవులు గ్రోలనిమ్ము.

మోహిని:—సార్వభౌమా! భూపాలురు దైవసములుగావున వారికి దెలుపని యుదంతం బేమియుండును? భువనావనా! నేను బ్రహ్మమానసపుత్రిని, మోహినియను నామంబున నన్నుఁబిలిచెదరు; కన్యను, స్వేచ్ఛావిహారపరనై యీ వింధ్యాటవిఁ జేరితి. భూపాలా! నేఁబోయి వచ్చెద.

రుక్మాంగ:—లతాంగీ! ఈ లతాకుంజపుంజముల విభవముఁ గంటివియా! ఈ లలితపరిమళమిళిత లతావితానంబుల సిరిఁగన్నులారఁ గాంచితివియా? తరుణీమణీ! ఈదక్కనుజూచితివియా నిరంతరోత్తుంగాద్రిపతిత నిర్ఝరశీకరాభిపోషిత తరుషండంబుల శృంగారమహిమంబు! తదంతర విహారమాణ సముదసారంగ సంచయంబు? మంజువాణీ! ఈమంజుల మంజరీగుంజ దళి పుంజరంజితనికుంజాంతర రమమాణ చమరీమృగనికర ఖేలావినోదంబు మానసామోదమ్ముగనున్నది చూడుము.

మోహిని:—మానవనాథా! అవినోదమ్ములు భోగపరులకు మానసామోదములు. నమఁబోలెడి యేకాంగులకు చిత్తఖేదమ్ములు. కావున నేనవి చూచ నేమిప్రయోజనము? సార్వభౌమా! నేఁబోవలెను. పోయెద

రుక్మాగదు:—రుచిరాస్యసరోరుహా; నీవీరీతి మాటలాడి నిష్కరుణచే నను వీడిపోయినచో నిచట నాగతి యేమి?

మోహిని;—సార్వభౌమా! నీభటవర్గముఁ జేరి నీదారిని నీవు సురక్షితముగఁబొమ్ము. అంతరాయమేమియు లేదుకదా?

రుక్మాంగ:—కుసుమకోమలాంగీ! కుసుమాంబకుఁ డంతరాయముగ నిలిచినాడు.

సీ. చలిగాలి సోఁకున జలిచెడు నీ లేఁతకరములు కావ్పదయమునం గదియఁజాలి
క్రొవ్వాఁడు క్రొమ్ముంగురులఁ గ్రోలఁగాఁజాలు కలికిసిగ్గుల కలఁపఁజాలి,,
ధరణి ధరుల గొప్ప తన మెంత యనుండదను నీకుచోన్నతి నదురఁజాలి,
నిర్వంత కాంతుల విధవలు కానుకనియాడు కటిచక్రమమరఁజాలి,

గీ. మత్తకోకిల కామినీమధురనినద
మాధుర్యమగు గానరసపూరసారమహిమ,
మునిఁగి తేలుచు దరిదాపుఁగనక నిలిచె
మానసంబేమి సేయుదు మందయాన!

మోహినీ! విషమాంబక నూతనగేహినీ! నవలావణ్యవాహినీ! నీ భవనైక మోహనాకృతిఁగని, యీజగానగానని నీగానమును నిన్ను వదలి పోఁజాలు నిర్భాగ్యుఁడెవఁడైన నీభువినిఁ గలఁడా? కలికీ! నీకలికిపలుకులు సుధారసధారలు చిలుకుచుండ వానిని చల్లగాలంటుఁ గ్రోలుచుండక, ములుకులై నాటు పరుల పలుకులు విను వేళలు లీయిల లోనుందురా? మేచకకచా! కౌతుక సూచక వాచకామృత వీచికల ననుఁ దేలింపుముగాని దురంతదుర్భర వియోగ దుఃఖాంబుధిలో ముంపకుము.

మోహిని:—సార్వభౌమా: ఇవియేటిమాటలు? మార్గములోఁగనిన మానినీమణులవెంట నిట్టి మాటలాడుట యిమ్మహిలో రాజ్యమదాంధులమార్గము కాఁబోలు. చాలుఁజాలు, దారివదలుము. నేఁబోయెద.

రుక్మాంగ;-అంబుజలోచనా; నిన్ను నేనదలుట, యీ యంభోనిధి మేఖలాకలిత భూతలమెల్ల శరీరముతో వదలుటకాదే? చంచలచంచలాక్ష దేహా! పంచశరశరప్రపంచంబు నానిలువెల్ల వ్యాపించి దహించుచుండ, నను నీవీరీతి వంచించుట నన్నీ ప్రపంచంబునుండి వెలిజేయుటకాదా? శైవాలనీలోపల వినీలచికురా! నీ గురుతర దీర్ఘకుటిలతిమిరంబులో నేఁజిక్కి ముందు దారి గానరాక చీకాకు పడుచున్నాఁడను. చంద్రికాసమహాస! నీ చిఱునవ్వను వెన్నెలను ప్రసరింపఁజేసి నాత్రోవను తెలుపుఁజాలుము. పరమాణువిధమధ్యా! పరోపకారమునకై ధరించిన శరీరముగదా శరీరము? కల్యాణీ! ఈ యుక్తిజాలముల

యలివులు చిలువల కాటుకెరి నసుగలలచెడు. నీ చంపకా వాద వరి స్ఫారిత శరీరంబున నన్నుఁ గవిసి నా బాధ మాన్పుము. కోకిలాలాపా! ఈ కోకిలల ప్రలాపము, ఈ శుకముల సల్లాపము, ఈ కలాపుల విపులాధర్య నటనాకలాపము, నానంతాపమును హెచ్చింపుచున్నయవి. నను జేపట్టి మదనరాజ్యంబునకుఁ బట్టంబుఁ గట్టుము.

మోహిని:—ఛీ రా! ఎంతటి దిట్టతనమిది? కట్టా!

ఉ. దిట్టతనంబు మీఱఁగను దియ్యని మాటల నేర్పుఁ జూపుచున్
గట్టిడి శంబరారి పటు గాథలు పల్కుచుఁ జంచలాక్షులన్,
గట్టుఁగ దల్చి రట్టుగాఁ గూర్చుచు వంచన లెంచి, వారినిన్
చెట్టుప గట్టుచున్ వదలు దిట్టకపుర్ జెనుగుల్ నృపాలకుల్.

ప్రభాసగా! ఇట్టి మాటలచే నా గుట్టుఁ గూల్పనెంచితివి కాఁబోలు? కపటులౌలు రసికులు భువిఁ గలరు, వారి మాయా వాగురులకుఁ జిక్కి లోఁబడ వలదని నాతండ్రి హితముపదేశించెను, ఆ యర్థము నేఁడు సార్థకమయ్యె. కామినీ కాముకులు కామ్యకాంతులగుదురు గాని ధర్మోరితాలోచనాపరులగుదురు? కాముకులకును లోలుపులకును గల్లలే నిజములనుట గపడు గునా? వారి కృత్యములు సందుసుడి నాయకులను లోకెక్కినదా? అందు మాధ్యమదాంధుల మాటలు బూటకముల మూటలుగదా. వలదు. ఇట్టి మాటలాడకు.

సుశ్రాంగి:—కుటిలాలకా! ఇటువంటి ఊహక్తులు బలుకనగునా?

సీ. చర్చ వే, ధర్మశాస్త్ర ప్రచారములు గల యువతీపు లన్పతంబులాడఁగలరె?,
కలికిరో, ధారణీపాలు రనాథలఁ బ్రోచువారలు టలు బొంకు పలుకుదురె?,
భామినీ, సద్గోత్ర సారసులైనవారు దారల నిగ్రహింపఁగలరె?,
ధర్మంబవ్యర పరులిట్టిఁ దలంచినను శంకలేల తలవంచినారె?

గీ. సత్యవచనమ్ము, సార్వభౌమ[illegible]
సత్యవచనమ్ము, రవికులోద్భవుల ధనము,
మానినీమణి! నమ్ము నామాటనిజము
దారఁగను నన్ను నేలు గాంధర్వవిధిని.

మోహనాంగి:—రవికులోద్భవసార్వభౌము లనృతంబులాడ రోయు దురు, ఇది ముమ్మాటికి నిజము, నీవు నా దారవై మించితివేని పొంగ మైవచ్చిన నా పాలిభాగధేయంబు నీవని యెంచి సదాకాలంబు నిన్ను మన్నించుచుండెద.

మోహిని:—మానవనాథా! నీమాటలునిజమని నేనమ్మునదెటుల?

రుక్మాంగ:—చకోరలోచనా! సత్యవాగ్ధురీణుల వాక్యమే ప్రమాణము. అయినను నావిషయంబీవెఱుంగవు కావున నేఁజేయు ప్రమాణంబు వినుము.

ఉ. శూలినివాలుఁ, గేలున సమస్తము సేసెడువాలు, మేనకే
తాళులఁదోలఁజాలు గజదానవుఁగోలుము, బాపనాల్గొలన్,
ఫాలతలాననరాజిలు విభావసుడాలుముఁగల్గు శూలిపైఁ
గేలునునుంచిపల్కెద సఖీమణి! నిన్నెడఁబాయ నెప్పుడున్.

(అనుచు శూలిపైఁ గేలుంచి ప్రమాణముచేయును.)

రంగత్పద్మశుభాంగీ! ఇపుడైన నా మాటనిజమని తలంచి దయయుంచి గాంధర్వవివాహవిధిని నన్నుఁ గాడించి ముదబ్ధిలోముంపుము.

మోహిని:—సార్వభౌమా! సాహసించి సర్వజ్ఞుఁడగు శంకరుని పైఁ గేలిడి శపథంబు సలిపిన నీమాటలందు సత్యంబుండదని నే నెట్టి యెంచు చున్నాను. ఇంతటి యైహికసుఖమునకై యింతటి ఘనమాన్యుని పైఁ గేలిడి ప్రమాణంబు సలుపుదువు నా?

రుక్మాంగ:—మానిని! నీమాటలు నిజము. అటుపలుకనిచో నీవునన్ను నమ్మవని ఘోరప్రమాణంబుఁ జేసితి. మరునారీ! ఇచట మసలనేల రమ్ము.

మోహిని;—సార్వభౌమా! ఎచటికిఁబోవలెను.

రుక్మాంగ;—సామ్రాజ్యలక్ష్మి! నారాజధానియగు విదిశాపురికి.

మోహిని:—నృపాలా! అచటనేమియున్నది.

రుక్మాంగ:—గురునితంబబింబా! అచట రాజ్యమున్నది. రాజ్యసంపదయున్నది. హరులున్నవి. కరులున్నవి, సిరులున్నవి.

మోహిని:—నరనాథా! నీవు తలఁచినచో, యా హరులు, కరులు, సిరు లిచటికి రావా?

రుక్మాంగ;—రాజబింబాననా! రాజకీయవిచారంబు విశేషంబుగ రాజులకుండునుగదా! దానినిసరకుసేయనేని రాజ్య మరాజకంబగును.

మోహిని;—కుటిలాక్షా! ఏమీ తెలియని నన్నుఁబిలుచుకొనిపోయి నగరులో వదలి రాజకీయ విచారంబున నీవు కాలంబుఁగడపెదవా? ఇదేనా "నిన్నెప్పుడెడఁబాయ" నని మృడునిపైఁగేలిడి నుడివిన ప్రమాణవచనము? మంచిప్రమాణమిది.

రుక్మాంగ;---బోటీ! మాటమాటకుఁ దప్పులెన్నకు. సదాకాలంబు నీసరసనుండెదనని సదాశివునిపైఁగేలిడి శపథంబొనరించినది సత్యము. ముమ్మాటికిని సత్యము.

మోహిని;—అటులయిన రాజ్య మరాజకమగునే? ఏమిసేయుదువు?

రుక్మాంగ:—తన్వంగీ! రాజ్యభారంబు నాముద్దుతనయుఁడగు ధర్మాంగదునిపైనిడి నేనెల్లకాలంబు నీసరసనుండెద.

మోహిని:—(అచ్చెరువభినయించి దూరముజని) కుటిలాత్మకా! నీకు సుతుఁడుగలఁడా? భార్యయున్నదియా?

రుక్మాంగ:—(భీతినభినయించి)హరిణలోచనా! నాకొకసుతుఁడుగలఁడు నూరుగురు భార్యలుగలరు. అందున నాపట్టపురాణి సంధ్యావళి.

మోహిని;—ఏమీ!ఏమీ! ఒకరిద్దరుగాదు నూరుగురు భార్యలున్న వారా ! ఒకటి రెండుమాసములుగావు దినదినము నూరుగురిని మోహగింతువా? మంచిటక్కరివి. నాగరికత నీయందు ముదిరినది. నూరుగురిని వంచించి కఠినప్రమాణంబు లాచరించి వారినిఁ దెచ్చికొంటివి కాఁబోలు ! నినునమ్మినవారికి నూఱుదోవల మన్నెగతి కాఁబోలు.

రుక్మాంగ:—నారీమణీ! నన్నాడిచేసి దూఱకు, రాజులు తేజోవిరాజిలు కావున భూరమణులు తమసుతలను కానుకగ వారికినిచ్చెదరు. అట్టి రాజబింబాననలను రాజులు తమయిష్టానుసార మనుభవింతురు

మోహిని;—అటులైన నేను నూటయొకటవ భార్యనగుదును, నూరుదినములకొకతూరి నాకు నీముఖదర్శనము, పిడ్కోలులేనిచెంబు బాగుగనున్నది.

రుక్మాంగ:—భామామణీ! అభయమునీకువలదు. భార్యలనెల్లను త్యజించి రాజ్యమువర్జించి రాజకీయవ్యవహారములుమాని నీసేవకావృత్తినిఁ బూని నీకనుసన్న మెలఁగెద. ఇందులకుఁ దప్పితినేని నాచేయు కఠిన శపథంబు వినుము.

సీ. భూసురుఁజంపువానిగతి, పోరునఁబాఱిన వానిదుర్గతిఁ
వాసిగవిద్య చెప్పుగురుభార్యను గూడినవాని దుర్గతిఁ,
భామరహేమచోరుగతిఁ, బాయకకల్లును వానిదుర్గతిఁ,
నానుఁ దప్పితేని విను భామిని!నాకగు నన్నియొక్కటై

శీతాంశుబింబాననా! ఉక్తినశపథంబు నిజము. ముమ్మాటికిని నిజము. నీలాలోలకా! నాకు నీలోకముదప్ప పరలోకముకలదని నమ్మ

ము. నిన్నుఁ బాసి క్షణనిమిషమైనను నుండను నీమాటలఁ జవదాటను, నీల నిభాలకజాలా! నాభామినీస్తోమమున్న నీవశపఱచెద. నారాష్ట్రము లోని జనులును నాపుత్రుఁడును నీవశులై యుండులాగొనర్చెద. నీల గ్రీవసమానయానా! నారాజ్యవైభవమ్ము నీయధీనపఱచెద. వేయేల, సదాకాలంబు నీవేగతియని నీదాసునిగ వర్తించెద! నీరజాక్షీ! ఈశవ థంబునకుఁ దప్పనని త్రికరణశుద్ధిగ శంకరుని మోహినీ దిక్పాలకులసాక్షి గ వాగ్దాన మొనరించితి, ఇఁక నన్ను నీవాఁడగాఁ గొని రతులఁదేలింపు ము. శరీరతాపంబార్పుము! ప్రాణంబు నిలుపుము. ప్రాణరక్షణపుణ్యం బుఁ గొనుము.

మోహిని:---మోహనాంగా! ఏమీ యెఱుఁగని ముగుదను నేను. మా నవుచ్చకు నినునమ్మెదను. నీవిపు డొనరించిన బాసలన్నియును నీ హృదయమున శిలాక్షరముల వలె నుంచికొని యుండుము. మఱవకుము.

రుక్మాంగ:---మోహినీ! నీ వీ రీతి మొత్తి మొత్తి పలుకవలెనా? వలదు. రమ్ము శుభకాలమ్మిది.

(అనుచుఁ జేలుపట్టి పిలుచుకొనిపోవును)

(నిష్క్రమము.)

చతుర్థాఙ్కము.

ప్రథమరంగము — మోహినీమందిరము.

* మోహిని. *

సీ॥ హరి హరాబ్జ సురేశ హవిషరుణాదులు, లోలలోచనలకు లొంగిరి కనరే।
కమనీయగుణ గణాకరులైన నరులెల్ల నలరువిల్తుని బారి నిలువఁగలరె?
సరసిజాననలకు సర్వజ్ఞుఁడైన వశంకరుండగుఁగాదె? సకలవిధుల
యోగీంద్రుఁడైనను నాగయానల పద యోగంబుదొరకిన యోగ్యుడగుఁడె॥

గీ॥ మరుశర పరంపరకుఁజిక్కి నరులు దొరలు
తరుణులనుఁజూచి మరులూరి ధరణి వారి
చరణముల బోరిలఁదొరలి కింకరులు నగుచు
మురియుచుందురు నాయకే సుతులనుచు॥

మరుఁడు యువజనభీకరుఁడై యీధరణి నరులను తరుణుల పైసిరుల యుబులలోఁదవిలించి వారిచరణసేవఁ జేయింపఁడా! ముగ్ధల ముఖవిలాసము యువజనుల చిత్తదగ్ధముగాదా! మానినుల మధురభాషణము మానవుల హృదయతోషణముగదా! కలకంఠకంఠుల కలికి చూపులు వయోవంతులకు నలుకు తూపులుగదా! పాటలగంధులపాటలు నీటుగాండ్రమర్మములకుఁ బోటులుగదా! మత్తేభయానల ముద్దనానము చిత్తజాకారులెత్తఁ గోరుగాసముగదా! నాగయానల పాదవిన్యాసంబు యోగుల యోగసన్యాసంబుగదా? అలరుఁబోణులు కిలకించితరసంబుఁజిలికించి యపాంగావలోకంబునఁ దిలకించి చూచినచో వయోవంతులమేను పులకింపక ... నాగిరేహము

ఆ లోహాపురాజ్ఞా! ఈరుక్మాంగదుఁడు నిసాపరుఁడై బహుతప శ్చాహారాదులచేఁ దహించుచుండువఁడుగదా కింవదంతి. ఇప్పుడెటు లున్నవాఁడు? నాచరణదాసుఁడై, నే గీచినగీటు దాఁటక, నాగృహంబో క క్షణమైనవదలక, కట్టుఁగదలక, నాపదకవిడువక, యితరసతులను వరకుఁ జేయక, తనసుతునినైన బల్కరింపక, హరిస్మరణసేయక, మారస్మరణమాఁనక, మోహినీ ప్రపంచమే ప్రపంచంబని మోహాం బునిధిలోమగ్నుఁడయి మైమఱచినాఁడు, ఇదిగదా మోహినీ సా మర్థ్యంబు! ఏమి (ఆలోచించి) ఇదిదశమిరాత్రిగదా? ఈరాత్రి మండికదా యేకాదశీవ్రతమారంభమగును? ఎటులనయిన నీరాత్రి యు రేపహర్నిశంబులు సార్వభౌముని సాన్నిధ్యంబువదలక సార సాంబుజుని సంగరంబున శరీరముమఱచు లాగొనరించితినా సార పాతకమాచర వ్రతభంగంబుసిద్ధించు. నామనోభీష్టంబుఫలించు. అటు చేయవలెను. ఈదినము దశమియని రుక్మాంగదునకుఁ దెలియదు. తెలియకనే యుండనిమ్ము.

కం॥ అతిహిత మిదిసుత యనుచు౯
మతిమంతుఁడు బాదుశత్రి మమతజుబలికా౯
క్షితిపతినిక్కపు కెఱవఁగ
గుణుగంబున సాహసించి కూర్చెద వ్రతము౯॥

అటుచేయకున్న నేనొకమానినియగుదునా? అందున మోహిని యనునామంబునాకుఁజెల్లునా? వైళమ్మె పోయి నాకైగాచియున్న యాకాంతునిఁగూడెద.

(నిష్క్రమము).

చతుర్థాంకము.

ద్వితీయరంగము.—రాజమందిరము.

సంధ్యావళి.

ఉ॥ పన్నగశాయి భక్తతరవాసరమిద్ది యటంచు నైనఁ జా
తన్నిక మోహనాంగుఁడల పన్నగశాయికిఁ జక్రధారికిన్! రమా
పన్నశరణ్య! వేఁడెదను, పాపినిపతిన్ క్షమియించి కావుమా,
నన్ను తిఁ జేసెదన్, హృదయసారసమందున నిన్ను నిల్పుచున్॥

ఆపద్బాంధవా! అనాథరక్షకా! ఆపదుద్ధారకా! దీనమనోరథదాయకా! భుజంగమతల్పకా! యతిమానసహంసకా భక్తకల్పకా! మన్నాయకుఁడు మోహినీమోహపాశబద్ధుఁడై లోకైకనాయకుఁడగు నీవ్రతంబు మఱచినాఁడు. ఆర్తిభీషణా! పాపశోషణా! దయాగుణభూషణా! నీభక్తురాలి మొఱ నాలకించి నాహృదయేశుని గతదోషునిఁ జేయు భారంబు నీయది.

హా. హా. ప్రాణేశా: నన్నుమఱచినందులకు నేఁజింతింపను. నాతోమాట్లాడుటను నిరాకరించినందులకుఁ జింతింపను. సుతునిఁ బలుకరింపకయుంటకుఁ జింతిపను. రాజ్యమువరకు సేయకయుంటకుఁ జింతింపను. ఆరాజీవలోచనతోఁగూడి యహరహము ముచ్చటఁగనుంటకుఁ జింతింపను. అయ్యో! ఆ శిష్టవర్ధనుని, దుష్టమర్దనుని, జనార్దనుని వ్రతదీక్షమఱచితివేయను చింత నాచిత్తంబున హత్తినది. నాథా!

సీ॥ మఱవఁబులెన్నియో నీవు మదిరభామలనెంచితే మఱవఁదగ్గది నేఁడు?
సరపులెన్నియో నీవు గోవులమనంబు, వదలితే మఱచినవ్రతము నేఁడు?
మాటలెన్నియో నీవు మానినుల్ చేష్టలు కనగ మా వ్రతదినము నేఁడు?
ఇదిపులెన్నియో నీవు నిర్దయాశతలు, తెలియక వ్రతదినము నేఁడు?

గీ. ఐదువులయ్యెనా శ్రీనాథు భజనలయ్యె?
ఆరువులయ్యెనా హరిపూజ లర్పిరమణ?
ఏడువులయ్యెనా నాథ నీదర్శనములు?
పదువుపోవునా యచ్యుతుపర్వదినముల?

అకటా! ఏమి సేయుదును? ఆమోహినీ మందిరంబుఁ బ్రవేశించి నా భర్తను గాంచి హరివాసరదినంబిదియని హెచ్చరించివత్తునా? (ఆలోచించి) పాడిగాదిది. పరపత్నీ మందిరంబున ధూర్తత్వమునఁ బ్రవేశించి ముచ్చటగనున్న భర్తనెదరించివచ్చిన పచ్చిగయ్యాళి యిదియని జనులురచ్చసేయుదురు? అదితగదు. నాహృదయంబున నుండిన తలంపుఁగలదని యెవరెఱుంగుదురు! లోకులతో నాకుఁ బని యేమియని యనుకొనినను మఱియొకగొప్ప దోషంబు నాకుఁ బ్రాప్తించు. భర్తచిత్తవృత్తికి విరుద్ధముగ నటించినదాననగుదు. అంతనుండి పాతివ్రత్యంబునకు భంగంబుఁగలుగు. ఆపని నేనొనరింపనోపఁ: వలదనిన వసుమతీశుం డావనిత వశంవదుఁడై వసుదేవసుతుని వాసరవ్రతంబు మైమఱచి మఱచునుగదా! ఇందులకు సదుపాయంబేమిగలదు? (ఆలోచించి) సరి. తగును.- హరివాసరవ్రతదినమిదియని నగరెల్లను నేఁడు చాటింపవలెనుగదా! చాటించువారినిఁ బిలిపించి మోహినీ మందిరంబునరస భేరీధ్వనులు వాయించి హెచ్చుకంఠమునఁ బ్రకటనఁజాటింపుమని యాజ్ఞయొసఁగెద. ఇది హితమార్గము. దీనియందు దోషముండినను నది పుణ్యఫలంబులలో లీనమగును. చంద్రునియందుఁ గళంకమురీతి శోభిల్లును. ఇఁక నాలస్యంబు సేయుటతగదు పోయెద.

(నిష్క్ర-మణము).

చతుర్థాంకము.

తృతీయరంగము.—మోహినీ శయ్యాగృహము

మోహిని, రుక్మాంగదుఁడు, చాటించువాఁడు.

(మోహినీ రుక్మాంగదులు నిద్రించుచుందురు, తెరపడి జనులకు నగపడక యుండవలెను. తెరలోనొక కిడికిమాదిరిగనుండి దానికిఁ బట్టవేసి యుండవలెను.)

(చాటించువాఁడు ప్రవేశము.)

(భేరి వాయించుచు)-ఓహో హో! వినుఁడి, కనుఁడి, వినలేదనేరు కనలేదనేరు. ఈదినము దశమి, ఱేపే యేకాదశి. మఱునాఁడు ద్వాదశి ఇవి హరివాసరములు. ఈ రాత్రి నిరశనులై యుండుఁడి. ఱేపహర్నిశలు నిద్రాహారంబులువదలి శ్రీహరిని భజించుఁడి. ద్వాదశి ప్రాతఃకాలంబున బ్రాహ్మణులకుఁ బాయసాన్నంబులు భుజింపఁబెట్టి మీరు భుజించి దినమెల్ల నిదుర వదలి యుండుఁడి. ఇది యాబాలవృద్ధులు సలుపవలెనుసుఁడీ. ఇందులకుఁ దప్పకుఁడి. తప్పిన రాజదండన కలుగును. నిజమిది వినుఁడి.

(అనుచుఁ బలుమాఱు బిగ్గరగ నఱచుచుఁ బోవును.)

(రుక్మాంగదుఁడు నిద్రలేచి కిడికినుండి వెలికి మొగముంచి చెవులొగ్గి విని క్రిందికిదుమికి నిలిచి)

శ్రీహరీ! ఎంతటిపాపంబున నొడిగట్టితి (అనుచుఁ గేలుమోడ్చి యేకాగ్రచిత్తత)

హరిగతిరగడ.

అజభవాద్యర్చ్య! విలచంద్రాననా! యతిహృద్యాశ్రితగర్భకబాంధవా!
నిజభక్తజనాఘవినాశనకర! నీరజచక్రగదాంచితబాహా!

క్షీరాంబుధిశేషఫణీతల్ప । శ్రీరుచివిలసితపేశలకాయా।
నీరేజాలయ సేవాపరవశ । నిగమాంతాకల్పిత సునికాయా ॥
సాత్త్వికరాజసతామసగుణగణ । సర్గోత్పత్తిస్థితిలయకారణ ।
తత్త్వజ్ఞానోదితవైరాగ్య । ద్రవ్యాలయసింహాసన శోభన ॥
మాయాకారణ మాయవికారణ । మాయాజనిత నినాదవినోదన ।
ఆయతశబ్దోద్భవితాకాశా । యంబరసంభవితాతతపవనా ॥
పవనజనిత సంభావితతేజా । భాసిత తేజోద్భవజలరూపా ।
భువనోద్భవ సకలస్తుతభువనా! భూతేశస్తవనీయకలాపా ॥
పంచగుణాతతయోజితకలలా । ప్రాంచత్కలలాండోద్భవత్రిభువన।
చంచలవాతాధ్వగ యాపాయిత । చారుశరీరా హరి నారాయణ ॥
నిద్రాహారవిహారవివర్జిత । నియతవ్రతసంపూజితచరణా ।
భద్రగుణైకాశ్రయవైకుంఠా । భావుకదా! భవరోగనివారణ ॥
విందుగవిందును నావిమల గో । విందా! నీ నగుభవ్యచరిత్రము ।
సందేహము లేదిందునునందును । సంకర్షణ! నీమహిమ పవిత్రము ॥
అరవిందానన! నావందనముల । నందుమ ప్రీతిని డెందమునకగని।
అరిషడ్వర్గంబులలోఁజిక్కుడు । నంగజవశుఁడై యుండితి వార్తిని ॥
మోహవిపాశ విబద్ధుఁడనై నే । మోహనిపాతై వ్రతతిథిమఱచితి ।
దేహము గేహము నీకర్పించెద । దీనావన! ప్రోవుము నీవే గతి ॥
సతులర్పించెద సుతులొసరించెద। నయభక్తిని నీ మహిమఁ బఠించెద।
సరిపంతులను నీహితమతి మఱచెద । సత్యంబీవని నేమదిఁదలఁచెద ॥
నీరజనేత్రా! నీకువందనము । నిత్యానందా! నీకునమస్కృతి ।
నీరధిశయ్యా! నీకిదె దండము । నిగమస్తుత్యా! నీకిదె నా నతి ॥
మారమణీపతి! నీకిదె మ్రొక్కులు । మారజనక! నీకివె జోహారులు ।
నారాయణ! నీపదములుసద్గతి। నాగశయనా! మోక్షదకరములు ॥

(అనుచునుతులొనరించి).

జగద్రక్షా! ఖచరగమనా! ఈఖచరచకోరలోచనా కచకుచభరలం
భ సంభావితసమ్మోదమానసుండనై యామ్నాయత్రయీవందితుం
డవగు నీపదసేవమఱచితి కలుషకదళికాభద్రకరీ, హరీ, దురిత
తుండాలహరీ! ఈమోహినీ సమ్మోహనబాణప్రహరితచిత్తుండనై
పరిసరశయితవధూటీసురతశ్రమచే నిద్రంజెంది హరివాసరవ్రతం
బు నేమఱితి. భవమహార్ణవతారకా! అరిషడ్వర్గ పరిహారకా!
దురితవనీకుఠారకా! ఈ నాకానోకహ పుష్పగంధిం జేరి వివరాత్ర
కేళీకలాప సల్లాపంబులమైమఱచి పరిభూతవ్యధనంబులును, దురిత
నిర్మథనంబులునగు నీపుణ్యకథనంబుల సరకుంజేయక రిత్తగాం జిత్త
వృత్తిని నామత్తకాశినీలావణ్యరసాంబుధిలో ముంచితి. భక్తమం
దారా! ఈమందయాన యాకారవికారంబులుంజూచి శ్రీకరమైన
నీదివ్యశుభాకారములం జూడ నేమఱచితి. పద్మోదరా! ఈమోహినీ
లావణ్యవాహినీ తరంగావళిలోంజిక్కుపడి మంగళకరమైన నీ సుగు
ణామృత సాగరంబునందు మునుంగమఱచితి. పుండరీకాక్షా! నమ్రశి
రక్షా, దనుజద్విరదహర్యక్షా, నన్నిటు నిర్దళితదోషునిగాజేసి సంత
త సాధురక్షణుండు తోయజదళాక్షుండను బిరుదు రక్షించుకొని
యెదవో? నన్నిటుబోవిడచెదవో?

సీ॥ జలజాతగర్భుని చదువులనుఁదెచ్చెదు, నిర్జరాదులకు వెన్నెలఁబెట్టెదు
నీరధిమునింగెదు ధారుణినీనావ, త్రిదశారిఁబ్రహరించి త్రివిక్రమండవఁగుదు
భూవరులందఱ్వి చెనఁగొల్చినవాఁడు రాజులరక్త తర్పణమొనరుదు
దశశిరోధి వివర్ధనఁగూర్చుదివంబు చేతిచేతి భావజాండు

ఆ. అసురకాంతల శీలాగ్ని నార్పుకొనుఁడు
తురగఖురభష్టికాతేక దురితహరుఁడు
పంచకోశ్య దీక్షితప్రభావాసి
జానకీగళబోదుఁ నా ప్రభా ధరణిసొమ్ము

(అనుచు వందనంబులిడు).

హా! ఈ మోహినిసరసనే నిపుడు నిలిచితినేని మజిల నను మోహ వారధిలో ముంచును. కావున వైళమ్మె నాగృహంబుఁజేరి యాదనుజ విధ్వంసుని, జగత్పవిత్రుని, చక్రహస్తుని, నిస్తులార్చనలఁ బ్రొద్దుపుచ్చె ద. పోయెద.

్రమము).

(మోహిని నిద్రలేచి అటులిటులఁజూచి రుక్మాంగదునిఁ గానక నలు దిక్కులు వెదకి)

మోహిని — ఆహా? మోసమాయెను. నిష్ఫలమాయెను. ఇచటనెందు ను రాజులేడాయెను. హా! నిద్రాదేవతా! నిర్భాగ్యచరితా! మాయానికరసంవృతా! మందప్రజ్ఞలాలితా! విద్యావృద్ధ్యంతరాయశోభితా? ననుఁబొందినదేవతా కార్యంబునకు విఘ్నంబాచరించితివి. నీసహజదుర్గుణమ్ముఁ జూపితివి. అబలలకు నిద్ర బలమనునది నిజమయ్యెః ఏమిసేయుదును.

ఉ॥ పోయెను రాజు వీడువిడి, పోయెను గాఢపరిరంభణంబు నా
కాయెను, నేమిసేయుదును? భంగము వాటిలెఁ గార్యభాగమున్
దీరదుగా, కాళనిద్ర నను నీగతిఁ జెద్దుడఁజేసె, నక్కటా!
మాయమయె మనోహరుని జారసికతచ్చెద నెందు గాంచెదన్॥

కానిమ్ము. ఎచటఁబోయియుండును? ఎందున్నసరేఁబోయి మోహ పాశములబంధించి, వలపులు హెచ్చించి, వలరాజువలె లోనగించి, నిర్నిద్రతనేఁ గాచియుండెద.

నిష్క్రమణము.

పంచమాఙ్కము.

ప్రథమరంగము- రాజగృహము.

(రుక్మాంగదుఁడు, మోహిని, సంధ్యావళి, ధర్మాంగదుఁడు, శ్రీహరి.)

రుక్మాంగదుఁడు—(నిమీలితలోచనుఁడై జపమాలఁద్రిప్పుచుండును).

(మోహిని ప్రవేశము.)

మోహిని—(రుక్మాంగదుని నెగాదిగఁజూచి జపమాలగుంజి పాఱవైచి) ఓరా! మటుమాయకారీ! ఎన్ని యవతారములెత్తెదవు? ఇపుడొక గడియకుమున్నె గదా రతిరాజపీఠము నలంకరించి రాజ్యమేలితివి? ఇపుడీ యతిరాజ పీఠమలంకరింపఁ జూచెదవు. ఇదిసాధ్యమా? ఏమేఁగునెక్క దిడ్డినాకిలినుండి పో నలవియా? ఈజపమాల మోహినీ వక్షోజయుగలాలిత మాలలమాడ్కి నీ యతను తనుతాపంబార్ప నేర్చునే? రమ్ము వలదీ జపతపములు.

రుక్మాంగదుఁడు—(లేచి) మోహినీ! ననుఁబలత్కరింపకు! హరివాసర వ్రతదీక్షఁబూనినవాఁడను. మూడురాత్రులు నీముచ్చటలు నాకు వలదు.

సీ॥ భవ్యచరితాళిలో గురుభాసురంబు
వాసుదేవ ప్రీతిపాత్ర మహావాసరంబు
భూసురాత్యంత పుణ్యౌఘవాసరంబు
భాసురాంగిరో! విను హరివాసరంబు॥

కామినీ! ఇట్టివ్రతదీక్షఁ బూనినవాఁడనుకావున నకాలంబున స్త్రీ సంపర్కంబు దూష్యము. నీవును దద్వ్రతదీక్షఁబూని వాసుదేవు నారాధింపుము. కైవల్యంబు కరతలామలకంబగును.

మోహిని.—హా! హా! ఏమీ- ఎట్టెట్టూ- ఓరాపిచ్చి! ఓరా మాటుమాయల వేదాంతము! సార్వభౌమా! ఏమీ! వ్రతదీక్షయా? రతిదీక్షయా! ఇంటగెలచి రచ్చగెలువుమను లోకోక్తిఁ దెలియదా! మదనవ్రతదీక్షసమాప్తిమైన పిదపఁ గదా మదనజనకవ్రతదీక్షఁ బూనవలెను? ఉట్టిబట్టి స్వర్గమునకుఁ బోనగునా! విల్లును వెలగకాయకెంటినిఁ బూనిన గుఱి కుదురునా! రాజ్యమేలువారికి ముక్తిరమారాజ్యము లభించునా?

చ॥ వదలుము దీక్ష పార్థివతి! వాడఁగనేల విచారతప్తుఁడై?
కదలుము మద్గృహంబునకుఁ గాయజసంగర మాచరింపుమా
పదిలముగా, నవీనకృతబంధచమత్కృతులన్ రతాంతసం
పదల నిమీలితాక్షుఁడయి, స్వర్గసుఖంబులఁ గాంచుమా భువిన్॥

మోహనాంగా! పంచతత్త్వావృత శరీరప్రపంచంబు నరిషడ్వర్గసహితుఁడై పంచాయుధుం డేలుచుండును. పంచాయుధగురుసేవ సేయుమని శాస్త్రములోఁ బలికినపలుకులకు మూఢులు వేఱొక యర్థంబుఁ గల్పించి యాశబ్దంబు హరికి నన్వయించుచునిరి. దేహతత్త్వంబుఁ గనరైరి. కావున నీవు పంచాయుధుని సేవయొనర్పుము. అదియె స్వర్గసుఖంబని తలఁపుము. లెమ్ము.

రుక్మాంగ॥—మోహినీ! నీమాటలిఁకఁ జాలు. ఏకాదశీవ్రత చరితంబు విని చెద విను.

సీ॥ దుర్భరభవరోగ తోయదపవనమ్ము, వనిత! యేకాదశీ శుభదినమ్ము.
బహుజన్మదురితౌఘ బంధనాలానమ్ము, వనిత! యేకాదశీ శుభదినమ్ము.
దుస్తరసంసార తోయధితరణమ్ము, వనిత! యేకాదశీ శుభదినమ్ము.
భూసురపుణ్యౌఘ భువనైకభవనమ్ము, వనిత! యేకాదశీ శుభదినమ్ము!

స్మృతిమతావన యేకాదశి దినమ్ము
శ్రుతి ముదావహ మేకాదశి దినమ్ము
శీతకరానన! యేకాదశి దినమ్ము
రతివిధానమ్ము తగదు సమ్మతిగఁ బొమ్ము॥

వారిజాయతలోచనా! వారిజాక్షుని వ్రతదినమ్మున సారసాక్షుల రతి సంయోగంబు తగదు. బహుజన్మకృత దుర్దాంతదురితతోయధిఁ దరింప హరిచరణసరోరుహారాధనయను తెప్పఁ దప్ప వేఱుమార్గం బీధర్మ దొరకదు. అట్టిహరికిఁ బ్రియమైన వాసరంబిది. ఈవ్రతదినంబులందు మానవులు భూరివివేకతాపహవిభూతిసమేతులై, హరికథాశ్రవణతత్పరచిత్తులై, నిష్ఠురజపానుపాన నిష్ఠాపరులై, నారాయణ రూపావలోకనము, నారాయణవిగ్రహారాధనము, నారాయణ పదసేవనము ఇట్టిపుణ్యవిధానంబులఁ గాలక్షేపం బొనర్పవలయును. అంగజువశులై యంగనా సంగంబొనర్చిరేని తద్వ్రతదీక్షాభంగం బగు. కావున నన్నీరీతిబాధింపక నీమందిరంబుఁ జేరుము.

మోహిని—ఔరా! ఆనాఁడటవినిఁ బటుతరమగు నీ కామశాస్త్రార్థ ప్రవీణత వెల్లడించితివి. ఈనాఁడిటు నీకుటిలవేదాంతార్థోపదేశంబు నకు మొదలిడితివి. నీయందు విరుద్ధధర్మంబులు పెక్కులున్నవి. హింసాత్మకా! సంసారసుఖంబు వదలి కంసారిసేవసేయుటకా నన్నిటు దెచ్చినది? జడాత్మా! జడజాననలందా నీవిడంబనములు? క్రీడాపరమైన వ్రీడావతిమెడనా నీవైరాగ్యాడంబరములు! సుందమతీ! కుందరదనల మది కుందొనర్చి ముకుందసేవఁ జేసిన నీవు నిత్యానంద మొందుదువా? వలరాజే యాయిలఁగొలువందగిన దైవమని యును మేనుఁబాయుటే కైవల్య మనియును సర్వజ్ఞులువచింపరా? వలదీవ్రతము లెమ్ము. (అనుచుఁ గేలుఁబట్టియీడ్చును)

(సంధ్యావళీ ప్రవేశము.)

రుక్మాంగా. నన్నుకష్టపెట్టకు. ఈజగరాగమాటలచే నాకువగఁ గూర్పకు. మాలిమోహిని వాక్యంబు నన్నాలుగనేలెద నిన్నడఁ బాయనని నుడివినను మవులు స్థిరపడఁ దిరిగొనుము. ఈకట్టడివ్రతములచే శరీరమునుఁగష్టపెట్టకు.

కం॥ దిట్టా! కట్టడివ్రత, మ
న్నట్టిటు గావించి వెళ్ళ నగునే నీకున్?
గట్టుము రతిరాజ్యమునకు
పట్టునఁ బట్టంబునాకు. పెట్టకువ్రతమున్॥

రుక్మాంగదా! లెమ్ము. మందిరమ్మునకురమ్ము (అనుచుగుంజును)

రుక్మాంగ—(కోపంబున) భామా! నీబూమెలమాటలువిని కాముకిలోనై కామజనకుని నోము వమ్ముఁజేయుదునా? ఎన్నటికినిఁ జేయను. హరివాసర వ్రతమువదలను.

శా॥ వదలుదు రాజ్యమున్, సకలవారిధివేష్టిత భూతలంబునున్,
వదలుదు సర్వవైభవము, వారణవాజి పదాతిరాజియున్,
వదలుదు దార పుత్ర హిత బంధు పురోహిత సేవకాళినిన్,
వదలను శ్రీహరివ్రతము, వారిజలోచన! యాటలేటికిన్॥

నీరజాక్షీ! నీటిబుగ్గనుబోలు నైహికసుఖంబును నమ్మి, నిరంతరానంద దాయకుండగు నీరజలోచనుని చరణసేవ వదలఁగలనా? వేదండయానా! ఎండమావులవంటి యాయువునునమ్మి, పండువెన్నెలవంటి సంపదనునమ్మి, నిరంతర నీవీవిమోచనరతుండనై, దండధరుని ఘోర దండనములఁ బడకుండ హరివాసర వ్రతం బాచరించి, హరిచరణాంబుజ పావనసలిలంబు తీర్థంబుగఁగొని, పక్షివాహను చరితామృత

ఘూరిత వాహినిలోనోలలాడి, మునిచేతస్సరో హంసునిఁగొనియాడి, శ్రుతివధూసీమంతినీవీధులఁదిరుగులాడి, జన్మజన్మాంతరార్జిత దుర్భర దుస్సహ దుస్తర దురితంబులఁ బోనాడి, హరికరుణాపరిలబ్ధ జ్ఞాన కలితభావులగుభాగవతులఁగూడి, భవబంధురసింధువును దరించెద. దీనికినంతరాయంబుగఁ బరిణమింపకు. నీవెంత వేఁడినను నెంత దూషించినను నెంతదండించినను నేనీవ్రతంబును వదలను,

మోహిని—మానవనాథా! మానినీమణిని నన్ను వంచించితివి. మగవారికృత్యములు సందుసుడిమాయలని యిపుడుగదా నేనెఱింగితి. అహా! ఆనాఁడేమని పలికితివి? “మోచాఫలమధురాధరా! నీవచనములే వేదవచనములని నమ్మెద. కలికీ! నీపలుకు కళాధరునిపలుకని శిరసావహించిచేసెద. చంద్రలపనా! నీమాటశిలాస్థాపితలిపిగాఁ జూచెద” ఈయర్థంబునిచ్చు మాటలాడికదా నను మోసగించితివి? ఆకలి తీరినపిదప నళులు విరులఁబాసినరీతి ననుఁబాసితివి. వట్టివలపులనన్నాఱడిపెట్టితివి. ఇలాధిపులచెలుములు జలములోనివ్రాఁతలనునది నిజమయ్యె, ధరాప రాగంబు ధరాపరాగంబనునది స్థాపించితివి. అయ్యో! వంచకా! నిదురించువేళ నన్నువంచించి యీ చంచలాక్షినిఁ గూడ నపేక్షించితివియా? వెంటనంటి నేఁగనుఁగొంటినని వ్రతవ్యాజంబున ననుఁగికురింపఁజూచెదవా? తుంటవిల్తుని కేళికి ననువెలిచేసెదవా? కంటకమతీ! నీతుంటతనంబు నాయెడ ఫలించునా? వైళమ్మె వెళ్లుము. నామందిరమ్ముఁ జేరుదము.

సంధ్యావళి—అమ్మా- మోహినీ!

ఉ॥ మానవతీలలామ! [illegible] నీవు [illegible]
[illegible]
[illegible]
[illegible]

భామినీ—ప్రాకృతమానినులంబోలె నీవిట్టులాడనగునా? భర్తవలయిం పనగునా? భర్తదైవంబుగాదా? సతికిఁబతికంటెను వేఱుదైవంబు గలఁడా? పతివచనములుగదా సతికి వేదములు? అధిపతి యానతిగదా సతికివ్రతనియతి? భర్తృముదముగదా సతికిమోక్షము? ప్రియుని ప్రియభాషణముగదా సతికిఁబాయసాన్నము? పతిభక్తిగదా సతికి భూషణము? పతిదర్శనముగదా సతికిఁదోషణము?

సీ॥ కరతలామలకంబు గాదఁటే చెల్లెలా? యిభయానకును ముక్తి విభునిభక్తి
కొంగుబంగారమ్ము గాదఁటే? వనజాయతాక్షికి వరునిభక్తి
ప్రాంగణస్థాపిత పారిజాతము గాదె? తరళాయతాక్షికి ధవునిభక్తి
తలయంపి కేరు వెలయదే చెల్లెలా? నలినాననకుఁ బ్రాణనాథుభక్తి॥

గీ॥ సతికి పరదైవమీధరఁ బతియనమ్ము
వనితకిల వ్రతనిష్ఠ పతుఁడెనమ్ము
పడతికిభువిఁ బరగతి పతియెనమ్ము
చాన పతిభక్తి సతికిని శక్తినమ్ము॥

తరుణీమణీ! పతినెదిరించి మారుత్తరమిచ్చిన నారికి నిరయము నరసమందునుగదా! బిసరుహాక్షీ! కాంతుని సేవచేయక కసరుచువిసుకుకొనుచునున్న కిసలయపాణికి వసుమతి సుఖముకలదా? సతీమణీ! పతివ్రత శుచీభూతయై తనపతిని సదాపూజించినఁగదా రమాపతి మెచ్చు. ఈధర్మంబులు నీకుఁదెలియవా?

మోహిని—అమ్మచెల్ల! ఎంతటిమెప్పులాడివే? కారులఱచి కథలు జెప్పవచ్చితివికదా? పాడిదీర్చెదనని పిలువని పేరంటమునకువచ్చి భార్యాభర్తల నడుమునిలచి యూహించి గరితవలె ధర్మంబులు తెలుపసాహసించెదవే? నీవెంతటిపతివ్రతవు? పుట్టుకతోడనే పుణ్యపాపంబుల తారతమ్యంబు సహజముగాఁదెలిసిన వారొకటనా? నీయువ

వ్యాసంబు? అగ్రహారములోనా తంబళజోస్యము? నీవెఱింగినంత పతిభక్తి నే నెఱుంగనా? కంచునిస్సాణమెదుటనా ఢక్కవాద్యము? పతిభక్తియను బెదరు వెట్టి మెరికెలవంటి మాటలాడి సతీపతులకు వియోగంబుగల్పింపఁ జూచెదవా? అడ్డగఱ్ఱిమాటలాడి జాతివాడితనంబు నెఱపి నఖమాంసన్యాయంబున క్షీరోదకములీతినున్న దంపతులలోఁ గలహంబుఁ బెంచి తత్కలహఫలంబు నీవనుభవింపఁ జూచెదవా? గట్టువాయిపలురాగా! ఎన్నిపన్నాగములు పన్నితివి? ఛీ గయ్యాళీ! ఇచటనుండి వెడలిపొమ్ము. పొమ్ము పొమ్ము. ఎఱుకగలచేడియ కొకపలుకు చాలదా? ఛీయన్న కడమరాగము సేయుదురా?

రుక్మాంగ॥—మోహినీ! ఎవరిని నీవట్టిమాటలాడునది? అదినాపట్టపు రాణి సంధ్యావళి పతివ్రతాశిరోమణి. హీనోన్నత తారతమ్యంబులు దెలిసి మాటలాడుము.

మోహిని—ఏమీ వంచకా! ఏమియెఱుంగని యింతినిఁ గొంతు విఱువఁ జూచెదవా? కుంభినీధవులు కుటిలత్వము కూడుగాఁగుడుచు వారనునది సార్థకపఱచితివి. మెత్తనిదొంగవీవు. పువ్వుఁగుత్తులతోఁ గుత్తుకకోయుదువు. ఎడమచేయి యిది కుడికేలిది యని తెలియని జడజనయనకుఁ బెడబుద్ధులు చెప్పి పడకవార్తలు దెలిపి సదాకాలము నిన్నెడఁబాయువని మృతునిపైఁ గేలిడి కఠినశపథంబులు నుడివి కడుసంబరమున విడిదికిఁ దెచ్చి వెడజవ్వనము సడలించి యిప్పుడీజడజాక్షి నుడువులువిని నన్నిటు లిడుములఁ గెడపెదవా? జడాత్మా!

సంధ్యావళి—మోహినీక్క ఏమి మాటలివి.

> ఉ॥ తగునే ధర్మవిరుద్ధచర్య లిటు కాంతా? యింత కాతింపఁగా
> వగునే? యీవసుధాతలాధిపుని కోనాదంగ కోరాదొకో?
> మగువా! శ్రీహరివాసరవ్రతము సన్మార్గంబుగాఁ జేయుమీ
> మగనిన్ దూరకు. సాహసమ్ము విడిపొమ్మా చెల్లెలా! యింతికా!

చెల్లెలా! ఈవ్రతదీక్ష ముగిసినతోడనే నీయిష్టానుసారంబు నీమగఁడు నిన్నెడఁబాయకుండును. పతిని వీడనాడుటతగదు. మందిరంబునకుఁ బొమ్ము.

మోహిని — అవునే: గయ్యాళీ? చెల్లెలాయని నన్నుఁబిలిచెదవు? ఏనాటి బాంధవ్యంబిది? ఈచుట్టరికముఁ గుదిర్చినవా రెవరు? మిన్నాగువలె మిడిసిపడియెదవేల? మందురాలా! ఈమందిరంబున నినుఁబొందను నామగనివదలి యిన్నక నామందిరంబునకుఁ బోదునా? ప్రపంచంబులో స్వకార్యపరులు మాటలాడువిధంబిదియ కాఁబోలు. రాజ్యవైభవమదాంధుని మాటనమ్మి చేటుఁదెచ్చికొంటిని. మానవాధిపా! ఆమహారణ్యమున మాహేశ్వరుని యుత్తమాంగంబున నీచేతికేల హస్తముంచి మోహినీ! సదాకాలంబు నిన్నెడబాయక యుండునని యాడినమాట లనృతములుగదా? సూర్యవంశమునఁ బుట్టి హరిశ్చంద్రుని వంశసంభవులై నడచినన్నఁగాంచిన పుడమిపులు మృదుని యొడఁజేసిన శపథము మృషయనిరా జాలు. నీకుఁగొండఁజాచిన ఫలంబున నినుఁగాదలఁచికొనుదు నడవులంబడి ప్రాణంబులు విడిచెద.

రుక్మాంగ॥ — మోహినీ! ఎంతటికాఠిన్యముఁ బూనితివి? ఆర్యమతులోద్భవుఁ డనృతంబులాడునా?

ఉ॥ నీరజలోచనా! వినవె, నీరజగర్భుని వ్రాఁతఁదప్పినన్
వారిజలోచనాంబకుని వాడిశరంబున ధారఁదప్పినన్
వారిధిమేరఁదప్పినను వారిదపంక్తి యుదారిఁ దప్పినన్
సూరకులోద్భవుండెటుల సూనృతవాక్కులు దప్పు? మానినీ!

వారిజాననా! భానుకులమునఁబుట్టిన మానవాధముఁడైన ననృతము లాడ నోడునని సకలమానవ మాన్యుఁడగు మానవాధిపుఁడనే ను సూనృతములాడక తప్పుదునే? అనృతభాషణునకంటె దోషాకరుఁడీ ధరఁగలఁడా? ప్రతిజ్ఞఁజేసి మృషాలపితుఁడ నగుదునా?

మోహిని-మానవనాథా! కాదు నిజముపల్కుట కలలోనిమాట. కానిచో నీవు కన్నిటులేల కాసి వత్తువా? ఇప్పుడేమాయెను, నీ వ్రతదీక్షవదలి యతినుదీక్షఁ బూనెదవా? పూనవా? ఎటులోనరించినను నాకు సంతోషము. సూర్యకులోద్భవుండు వారిజాననకు గౌరీశుని మ్రోల నిచ్చిన వాగ్దానంబు నెఱవేర్పక యబద్ధము లాడెనని లోకులనుకొనినం జాలు. అదియ నాకు ముదము.

రుక్మాంగ॥—మోహినీ! నన్నేల యీరీతి బాధించెదవు? మిన్నకరెండు దినంబులుండుమా.

మోహిని—కుటిలాత్మా! కపటపుమాటలు నాకుసరిపడవు. హరివ్రతము నీవువదలఁజాలవు. హరికామకుని వ్రతము నేనుఁదలఁజాలను. మా యిరువురికి దూరము. కావున నవ్రతములాడితినని పలికి నీయిచ్ఛానుసార మీ వ్రతమయిననుఁ జేసికొనుము.

రుక్మాంగ॥—మోహినీ! వ్రతమును వదలుకొను వచనంబుఁదప్ప [illegible] యడిగిన నిచ్చెద. ప్రాణమడిగిన నిచ్చెద.

చం॥ సకలభువిరాద్యజంబు, సరసంబగు భోగములుజ్జగింతు, భా
ర్యకలల నెల్ల నీచరణసారశసేవమునుంతు, సూనుదు
త్సుకఁ జగద్ద్రుడుఁ, దట్టివయి నీయజలోచన సన్యసింతుఁ గో
రికలందేని, మానను పాతివ్రత కూడ నబద్ధమెయ్యెదన్॥

మోహిని--పాపీ! నృశంసా? స్త్రీవంచకా! బాలఘాతకా? ఏమిపలికితివి! నీమాటలు చకచకఁగ గమనింపను. ఏటికొకతూరి పలుకుము. నీవు లార వినియెద.

రుక్మాంగదుఁడు—మోహినీ! నాప్రతిన మరలవిన్నఁగోరెదవా? అట్లైన వినుము.

("సకలభువిద్యలంతు" అనుపద్యంబుచ్చరించును.)

మోహిని—రుక్మాంగదా! ఇంతటి సత్యహరిశ్చంద్రుఁడవా! అనృతంబులాడవా!

రుక్మాంగదుఁడు—మోహినీ!

కం॥ తెలివను యమదండముగను,
తెలివను హరిచక్రమునను తెలివను శక్తిన్!
గలశంత శూలమునదను
తెలిచెద మృషలాడ హృదయవీధినిఁ గనుమా॥

మోహిని—మానవనాథా! ఇట్టిమృషావచనంబులాడకు. ఒకతప్పు నవరింప వేయితప్పులుచేయకు.

రుక్మాంగదుఁడు—మానినీ! నీకేసందియమువలదు. సత్యపాశాబద్ధుఁడను నే నసత్యంబాడను ముమ్మాటికి నాడను.

మోహిని—(ఆలోచించి) కఠినాత్మా! పుట్టించి పెంచిన నీకు దయలేనిది నాకేలఁ? ఏదీ నీ పుత్రునిశిరము నీచేతులార నీ ఖడ్గమున నాయెదుటఁ ద్రుంపుము. నీతెంపుఁజూచెద.

రుక్మాంగదుఁడు—(హాయని నిశ్చేష్టతఁగూర్చుని మూర్ఛఁజెందును).

సంధ్యావళి గా॥ { ఇంతి! శోధరమా? పరమాత్ముఁడవు? నీ కీర్తి నాబాలునిఁ
గొంతుఁగోయఁగఁగోరఁగానగునా? యోగాద్రాల! ఛీ పాతకీ!

మోహిని { కాంతా! నన్నిటు దూరనేమి ఫల మీకాంతుండు నీపుత్రుకఁ
గొంతుం దెంతునటంచుఁ బల్కెఁగద. నీకుఁ దీనులుఁ దేవఁటే?

సంధ్యావళి—జగజంతా! ఎంతటి జాలంతకారివే! భూకాంతుని స్వాంతమును జీకాకుఁబఱచి శిశుహంత్రవైతివిగదవే! గుడిమింగుదానవే గుడిరాళ్లు గోయుచందాన మాయిల్లుచేరి మాయింటికనంబుఁ జెఱుపఁబూనియత్నించెదవే! గయ్యాళీ! నీవుగొడ్రాలవు. బిడ్డకుప్పెటుఁగల్గ

కావున కటికగుండియవై కనుకందని పసిబాలుని యసువులార్ప నమకట్టితివి. నిష్కళంకమూర్తియగు నీభూవిభుని మున్నెనకలదని వినయసంపన్నుని తనయునికంఠంబుఁ దెగవేయుమని యడుగవగునా? చెఱకుతియ్యనని వ్రేళ్ళతోనమలనగునా?

మోహిని—జగరాగా! తలపొగురా! మంచిమాటలాడి రంతులావరించెదవు? హనుమంతుని ముందరఁగుప్పిగంతులా? సుతుని గొంతైన ద్రుంతునని కంఠోక్తిగఁ బలుమారు నీప్రియాలనే నీవిభుఁడే పలికెనుగదా! అపుడేలమిన్నకయుంటివి? నీనోటఁబురువుబట్టియుండెనా? శనియుండెనా? హెచ్చుమాటలాడకు నీతలపిచ్చిదించెదను సుమీ హెచ్చరిక.

(ధర్మాంగదుని ప్రవేశము).

సంధ్యావళి—(తనయునిఁగౌఁగలించుకొని) ధర్మాంగదా! ఇపుడేలయిచ్చటికివచ్చితివి?

ధర్మాంగ—అమ్మా! ఇచట నోరగుచుండ నేమికారణమోయని చూడ వచ్చితి. (నేలంబడినతండ్రినిఁజూచి) అచ్చెరువంది.

కం॥ నాతల్లీ! యిదియేమిటె?
నాతండ్రిటు బడియున్నేల? నాకుఁ జెపుమా
యేతప్పుఁ జేసె రాతఁ
మాతని చిత్తంబుఁగలఁచె నిత్తునిధరణిన్॥

అమ్మా: నాయన్నమేల నాయన్నాయని నన్ను బలకరింపక చేరఁదీయక శిరంబుమూర్కొనక ముద్దిడక నేలపైఁబడినాడు! ఎవరే మొనర్చిరి?

సంధ్యావళి—(కన్నీరుదొరఁగుచు) నాయనా! నేనేమని తెలుపుదు (అనుచు నేలఁగూర్చుండును)

ధర్మాంగదుఁడు—(స్వగ) ఇదియేమిచిత్రము? నాతండ్రి నేల బడనేల? ఆ కారణంబడిగిన మాత్రన నా తల్లి కన్నీరుమున్నీరుగా దొరఁగుచు భూమిపైఁగూలఁబడ నేల? (మోహినింజూచి) తల్లీ

గీ॥ తల్లి! యేమిది చిత్రము
తల్లియుఁ దండ్రియును దుఃఖతప్తులగుచుఁ
దల్లట మందఁగ నేలా?
తెల్లంబుగఁ జెప్పుమమ్మ దీనికతంబుఁ।

మోహిని—తనయా! ధర్మాంగదా! ఈవ్యసనవృత్తాంతంబు నేనేమని తెలుపుదు? నాకును వ్యాకులముగనున్నది.

ధర్మాంగదుఁడు—అమ్మా! మీరింతటులైన నాగతియేమి?

మోహిని—నాయనా! బ్రహ్మమానసపుత్రినైన నేను వింధ్యాటవిని సంచరించుచుండ నీతండ్రి నన్ను వరించి నన్నెప్పుడేగాని యెడఁబాయనని యీపంచాననుని యెదుట శపథంబుగావించి యిచటికిఁ దెచ్చెను. నేఁడు హరివ్రతనెపంబున నామందిరంబు వదలి యిచటికి వచ్చెను. హరివ్రతము వదలి నామందిరంబునకు రమ్మని పిలువ నాసుఖమైనఁ జంపెదను. హరివ్రతము వదలనని పలికెను. సుతునిఁ జంపుమని నేనడుగ నీరీతి నేలపై వ్రాలెను. తనయా! నీవినయవివేకంబులు జూచి నామనంబు కరఁగుచున్నది. ఇంకను నీవు బాలుఁడవు వృద్ధికి రాఁదగినవాఁడవు నిస్తులంబగు నైహికసుఖంబు లిచ్ఛానుసారంబుగ ననుభవింపఁదగినవాఁడవు బ్రదికియుండిన శుభములు బడయనగు నని ప్రాజ్ఞులువచించిరి. ఈ నీతండ్రి ముదిమదిఁ దప్పి తనసుఖమునకై నీప్రాణంబులఁ దీయసమకట్టెను. నీవందులకు సమ్మతింపకయుంటివేని నీప్రాణంబులు నిలుచు. నీకు సుఖంబులుదక్కు, సుఖానుభవమునకైగదా జనులింతగఁ బాటుపడియెదరు.

ధర్మాంగదుఁడు—తల్లీ! తనయునకేని బాధించదగు పితృవాక్యమెల్లం మనవాకు హితమగునా? అదిహితముగాదు.

ఉ॥ మానవదేహ మెత్తుచును, మాయవశీకృతుఁడై నరుండు, తాఁ
గానఁడు ప్రాక్కృతానుభవకష్టఫలంబు, భవిష్యదాపదల్,
జ్ఞానవిహీనతన్ బ్రకృతికర్మ సుఖంబులఁజిక్కి సౌఖ్యముల్
మానఁడు పాపకర్మమును మానసహర్షద ముద్దిగాఘనన్॥

తల్లీ! మానవుఁడు దైవాధిష్ఠిత కర్మయోగంబున మాతృగర్భాంధకూపములఁజిక్కి బాల్య కౌమార కైశోరవయోజరావస్థలకుఁగాలోఁబడి సంసారావర్తగర్తంబున సుడివడుచు విత్తవయోరూప విద్యాబలంబుల సహంకరించి పయోదధిఘృతగ్రాసంబుల సమీరపూరితమైన తోలుతిత్తిబలెబలసి యంగనాసంగమాది భోగములుగోరి కామకేళీపరతంత్రుఁడై యకర్తవ్యకర్తవ్యతా విచారంబుల వీటింబుచ్చి మూలము వాడినతరువు నిలువెల్లవాడినరీతి క్షీణించి యాధివ్యాధులశుష్కించి దేహమువీడి ఘోరనరకంబులంబడి తల్లడమందుచు మరలఁగృతఫలానుభవమునకై పుడమిఁబుట్టుచు బాధపడుటకంటెనుహరివాసరవ్రతగతుండై పితృవాక్యపరిపాలనంబు సేయుట శ్రేయఃపథంబుగాదా? తల్లీ! నాపాలింబుతకేనా వీరింతగఁజింతిల్లనది? ఇదియెంతటిపని (అనుచుఁదండ్రిఁజేరి) నాయనా! నీయనుంగుతనయుఁడు నీమోమువీక్షించుచు నీశుభాశుకకలితాశీర్వచనంబునకైయెదురుఁజూచుచు నిలిచినవాఁడు లెమ్ము. నీముద్దుకొమరునిఁ గన్నులారఁగనుము.

రుక్మాంగదుఁడు—(లేచి కన్నీరుగార్చుచు ధర్మాంగదునిఁ గౌఁగిలించుకొని శిరముమూర్కొని) నాయనా! నీవేలయిచటికివచ్చితివి? నిన్నెవరుతక్షించిరి?

ధర్మాంగదుఁడు—తండ్రీ! నాతల్లులిరువురు గట్టిగ వాదులాడుచుండిరి. కారణం బరయవచ్చితిని. నాతల్లి మోహినీదేవిచే నిజమెఱింగితి. తండ్రీ! సత్యవచోపరిపాలనం బాచరించి నిత్యసుఖంబులందుటకై యనిత్యంబైన నాశిరంబు ద్రుంచుటకుఁ జింతింప నేల?

రుక్మాంగదుఁడు—పుత్రకా! పున్నరకాటవీతరుకుఠారకా! బహుజన్మకృతదురితలవిత్రకా! నీశిరంబుఁదఱుఁగనే నెటువలతు! (అనుచుఁ గూర్చుండును)

మోహిని—ఓరీకుటిలాశయా! పెఱభామల మానములఁ దెంప నేర్తువు గాని నీసుతునికంఠంబు ద్రెంప నేరవు కాఁబోలు? నీకు సుతప్రేమ హెచ్చుగనున్నచో నన్నృతమాడితినని పలుకుము. ఆలస్యంబునకుఁ గాలంబు లేదు లెమ్ము.

ధర్మాంగదుఁడు—తండ్రీ! వేదాంతవిదుఁడు, రుక్మాంగదుఁడని పడిసన్నఁ గనిన నీవింతటి వ్యామోహవారిధిలో మునుంగనగునా? దృశ్యంబులైన యీ యైహికవ్యవహారసంబంధబాంధవ్యములు శాశ్వతములా?

క॥ ఈతతి సుతదారాప్త్యే
కే తతికై యనృతమాడ హేయము గాదే?
యీతతిని వెంటనంటిన
యాతత పాపిష్ఠకర్మఫలము లడఁపన్వశమా?

తండ్రీ! ఆలస్యంబువలదు. ఇదిగో నాశిరము. అదిగో నీకరవాలము. హరిచింతనాపరుఁడవై వైళమ్మెత్తుగుము.

రుక్మాంగదుఁడు—తండ్రీ! నేనేఁటి యీపాపకరముల నీసుకుమారకంఠంబును నాపాపకరవాలమునఁ ద్రుంతును? అయ్యో! శ్రీహరీ!

ఎంతటి దురిత వారిధిలోనను ద్రోసితివి! (నిశ్చలుఁడై యుంచుక నిలుచును)

మోహిని—రుక్మాంగదా! ఆలస్యమేల? వైరమ్మై బాలమున నీబాలుని శిరము తెగుము. ఇదిగో కరవాలము (అనుచు కత్తి నిచ్చును)

రుక్మాంగదుఁడు—(కత్తినిఁ బారవైచి) మోహినీ! నన్నేలయీరీతి బాధించెదవు?

సీ॥ అకన్న సత్యయా యతివ నాలోకించి పుణుపక్వ పుణ్యంబుఁ బొందనలరి
పాదుగుళ్ళలోనున్న పుత్రుని వీక్షించి ముద్దుపల్కులఁ బిని కూడనుంచి
చిన్ని నవ్వులం నవ్వు చియత నిరీక్షించి ముఃఖజలధిలోన మునఁగి శోచి
వినయవినీతుని తనయుఁ గన్నులఁ గాంచి సర్వస్వమును దానంబు సంతసించి

గీ॥ స్త్రీ కళత్రుని మానవసీమ గలిసి
తనియుదుర సర్వమును శోధకను గా గా?
తనయు కంఠముఁ గటిసనిధర్మమూని
తలఁగ నగు నాటు? తమనే! యాతలఁపు వలదు

కోమలీ! నాకులభవనస్తంభముగదా యీముద్దుకుమారుఁడు! భామా! నాజరాభారంబుఁ బోకార్పు సుధామాత్రగదా యీసుతుఁడు! వనితా: బహుకాలాగత పిత్రాణబంధ విమోచనధనఖనిగదా యీతనయుఁడు? పూఁబోఁడీ! పున్నామనరకమునుండి మాతాపితృలనుదరింపఁజేయు పుణ్యఫలాకారంబుగదా యీపుత్రుఁడు! మోహినీ! యిట్టిపుత్రునిఁ జంపుగలంపు నీకేలగలిగె! వలదీతలంపు మానుము. అళినీలాలకా: సంతోషజలరాశి వీచికలఁ దలిదండ్రులఁ దేలించు బాలుని వంశపాలకుని యమునిపాలికిఁ బంపుమనిపలుక నీకు నోరెటులాడెను! నీవిటువలుకకు. నావంశదీపమార్పకు, వనజాయత

తనయునా: దేవతా వితానమునకు ముదము తానము సంతానంబు బలె జనవితానమునకు సంతానము సంతోషస్థానముగదా! బాలుని ప్రాణంబులు రక్షింపుము.

మోహిని—అసత్యవాదీ! నీవిపరీతచర్యలుగంటిని. నీమనంబున నొకటి, ఆడునది వేఱొకటి, జేయునది మఱియొకటి ఇట్టివారుగదా వైభవమదాంధులగు భూవిభులు. ఇట్టివారు రాజులనికదా “రాజ్యాంతే నరకం ధ్రువం” అని పెద్దలాడిరి. రుక్మాంగదా! ఇంతగనీకుం బుత్రవాత్సల్యముంగలదేని యసత్యంబులాడితినని పలికి పుత్రునిం బోషింపుము.

ధర్మాంగదుండు—(తలవంచుకొని వ్యసనమునంగూర్చున్న తండ్రినిజూచి జనకా! ఈవ్యసనంబు మానుము. ధైర్యముంబూనుము.

మ॥ అనఘా! యచ్యుతభక్తియన్ శరముచే వ్యామోహపాశంబునన్
మనుము ఖండింపుము, సత్యవాగ్వైభవ సమ్మోదాత్ముండవై మాన్యుండవై
తనయున్ ద్రుంపుము, సత్యకీర్తి జగతిన్ దథ్యంబుగా నిల్పుమా,
కనుమా యారవిచంద్ర తారకముగాం గళ్యాణసౌభాగ్యమున్॥

జనకా! వలదీ చిత్తవైకల్యము. వైళమ్మె లెమ్ము కరవాలమ్మున్గొమ్ము (అనుచుంగరవాలమిచ్చును).

రుక్మాంగదుండు—(రుక్మాంగదుండు కత్తి పాఱవైచును)

మోహిని—(రుక్మాంగదునింజూచి) సత్యహరిశ్చంద్రా! నీసత్యవాగ్ధురీణతంగంటిని. ఇంక నేంబోయివచ్చెద. అసత్యవాదులలో రుక్మాంగదుండగ్రేసరుండని జగతిని నీవాసము శాశ్వతముగ నిలుచుంగాక (అనుచు వెళ్లనాయిబలె రెండడుగులు వెనుకకునిడును)

రుక్మాంగదుండు—(గ్రక్కున లేచి కేలుంబట్టి దివిచి నిలువంజేసి) హా దైవమా!

సీ. కటకటా! నాకంఠ కాలపాశములయ్యె కాంత వినూతన కాయలతలు
హరి హరీ! ప్రాణాప హరవిషంబయ్యె హరిమధ్యయుదళితాంగవల్లి
అక్కటా! శిరముపై నశనిపాతంబయ్యె నావర్తనతనాభి యనుఁగుఁబలుకు
దుర్భరదుర్వార దుష్ప్రసహంబయ్యె విమలలోలాపాంగ వీక్షణములు

గీ. కారికానేరదిది మహామారి ధరను
నాతికానేరదిది మహా భూత మకట
దయితకానేరదిది దొడ్డ దయ్యమయ్యె
చెడితినన్నిట నీచెలి చెలిమిఁజేసి.

అకటకటా! ఈకుటిలాలక యింతటికటికగుండియయని తెలియనైతిని. అయ్యో! ఈకలకంఠకంఠి నాబహిఃప్రాణంబైన బాలుకంఠమునకు నకాలకాలపాశంబుగఁ బరిణమించెనుగదా! ఈమర్త్యతి యగునాతి నాకామితపారిజాతంబయిన సుతునకు శిరోనిర్ఘాతపాతమై పరిధవిల్లెనుగదా! హా! ఈకోమలగాత్రి నాపుత్త్రప్రాణాపహారిణియగు గాళరాత్రిగదా! ఈకాలాహివేణి నాబాలునకుగళబద్ధోగ్రకాలాహి యయ్యెనుగదా! ఈయుడురాజవదన యురుమని పిడుగై నాకొమరుని శిరముపైఁ బడియెనుగదా! ఉడుగనికార్చిచ్చయి యీయాదిబుతనుగాల్ప నెంచెనుగదా! ఈశాతోదరివాగ్గతి, యమృతపూరిత వర్ణతతియని యెంచితినిగాని చకోరపూతపూసిన విషంబని తెలియనైతిని. ఈమత్తకాశిని చిత్తము, శిరీషకుసుమంబునకంటె మెత్తనని యెన్నితినిగాని వెన్నమెత్తిన పాషాణంబని యెఱుంగనైతిని. ఈచెలువ తళుకుబెళుకులు, విమోహానురాగఅతలుని యెంచితినిగాని నన్నుగట్టుటకుఁదెచ్చిన రత్నఖచితసువర్ణశృంఖలములని కానకైతిని. ఈయలివేణి, మండూకస్వన ఫణిగాని పూఁబోణిగాదు. ఈచెలి. మేకవన్నెపులిగాని నాచెలుగోరెడి యాలు

గాదు. ఈమధుకరచికుర, నాశీలత్రాణధరవజ్రధార. ఈహారిణీలని ఫాలకజాల, దయాజలధి బాడబజ్వాలయయి నాకులపాలకుని బాలకునివ్యాకుల జలధిలోముంచెనుగదా. ఈయువతీలలామ మృషాఖిమానమదహింసాజననసీమగాని స్వాభావికభామగాదు. ఈ కలాపికలాపకుంతల నాపురాకృత సుకృతసారంగ శార్దూల గాని నాసుఖాలవాలమైన గుణజాలగాదు. ఈకుంభికుంభోపమ కుచకుంభ, దంభాకారముగఁబూనిన యాప్రళయకాలాభీల భైరవ మూర్తియై, యీకోమలమూర్తిని నాసుతుని మృతికినెదురుఁజూ చెడు. ఈలలితచంపకకుసుమసమవిలాసనాసవేసంబావిలయకాలా త్యంతకుపితాంతకుఁడుబూని నాసన్నిధిఁనిలిచెను. ఈవిద్రుమా రుణాధరరూపంబునందకటా! యాదక్షయజ్ఞధ్వంసనాకులాహల వీరావేశవీరభద్రవిగ్రహంబవతరించి నా కుమారవిగ్రహంబును రూపుమాపెడు. ఈయండజరాజగమన నాకనుపండువయై యుం డునని యెంచితినిగాని నాకుఁగుండెతల్లడమగునని తలఁపనైతిని. ఈవినిర్మలదర్పణకపోల నాసుఖాలవాలమగునని తలఁచితినిగాని నాపసిబాలుని కంఠమునకు గాలమగునని యెంచనైతిని. ఈయలస గమన నాయలసటకు నమృతకలశమగునని తెలిసితినిగాని నాకం టికి నలుసగునని యెఱుంగనైతి. ఈమచ్చెకంటి నాసచ్చరితముల కుఁ దోడగునని యుంటినిగాని నాపచ్చడంబునఁ జిచ్చగునని యె న్ననైతిని. ఈమత్కృతిత నాకుదుశ్చికిత్సంబగువ్యాధియయ్యె. ఈజల జానన నాసుఖార్ణవ బడబానలంబాయె. ఈయురగవేణి నాపరిధా నాంతర్లీన కుహూరగమయ్యె. దైవమా! పాపిదైవమా! నేనెటుల నాకరములెటుల- నాపాదుకరములెటుల- యిచ్చట- ముద్దుముచ్చట లఁజెంచెడు తల్లియెదుట. యీ నాకుమారుని- సుకుమారుని- [illegible]

కరమగుకరవాళమునఁ ద్రుంతునా? ఎటులజీవింతునా? అయ్యో! జీవమా! నీవేలపాషాణంబుబలె- భద్రమున నా మేననిలిచితివి? పో వేల? (అనుచుఁగూర్చుండును).

మోహిని—ఓరీ! కుటిలాత్మకా: ఆకటిపనితీరిన వెనుక నళులు సుమములను తుచ్ఛముగఁజూచినభంగి నీకాలసముతీరఁని నన్నుబలువిధముల తుచ్ఛముగమాటలాడితివి. అమృతముగ్రోలిన నోటనే విషముగ్రోలితివి ఛీ, దురాత్మా!

ఉ॥ కుటిలతఁగూడుగాఁడుడు కుంభిని నేలకునీకు సత్యవా
క్పటిమకుటిల్లుగాట్టు? ధరఁగుక్కుట మెట్టుమయూరమా, నరా?
కటికలధర్మమానుచును గర్మలమానముఁ దెంపఁజూచు నీ
కెటులలభించు సత్కృతక? కేలవిచారము చాలుతెమ్మికన్ ॥

ఓరీ! తప్పుడుబాసలుచేసి నాకన్యాత్వదూషణంబొనరించిన వానికి ధర్మా ధర్మసూత్రంబులు దెలియుటెటుల?

సంధ్యావళి—తల్లీ!నీవేల యింతటి కఠినతఁబూనితివి? ఈనాతనయుఁడు నీతనయుఁడు గాడా! మనయుభయుల వంశము నిలుపువాఁడుకాడా? ఆపసిబాలునిపైన నీకింతకసియేల? వాఁడునీకేమంతొనర్చెను?

సీ॥ దాసినై నీసేవఁ జేసి నేమనిరోదఁబుత్రభిక్షమొసంగి ప్రోవుమమ్ము
కరములమోడ్చెదఁ గమలాయతాక్షిరో పుత్రభిక్షమొసంగి ప్రోవుమమ్ము
ఒడిరొడ్డికడుభక్తి జడజాక్షివేఁడెదఁబుత్రభిక్షమొసంగి ప్రోవుమమ్ము
అడుగులఁబడిరోద నతివరో వణఁకువూని పుత్రభిక్షమొసంగి ప్రోవుమమ్ము

గీ॥ మదిత నీకిఁదజాఁగిలి మ్రొక్కిడెద
పుత్రభిక్ష మొసంగుచుఁ బ్రోవుమమ్ము
దిక్కుకేదిఁకనిమఁ దప్ప దీనసైతిఁ
బుత్రభిక్ష మొసంగుచుఁ బ్రోవుమమ్ము!

(అనుచుఁ గన్నీరునిడుచుచు మోహినీ పదములపైఁబడును)

మోహిని—(కాళ్ళతో విసరితన్ని) వాయురే మాయల్లాడి! ఓసే వగలాడీ! తగవునకువచ్చి జగరాగాయని కన్నకూతలాడి దూషించి యదేనోటితో నిపుడునన్ను భూషించెదవా! పుత్రభిక్ష నీకొసఁగడువాఁడు నీమగఁడు. అతనిని వేఁడికొనుము (రుక్మాంగదునింజూచి) కుటిలాశయా: కన్నీరుగార్చుచు వృథాకలహంబులు పెంచుచుఁ గాలంబుఁగడపఁ జూచెదవా! మంచినేర్పరివి! ఇట్టియేడ్పుఁగోలు సత్యవాక్పరిపాలనము శ్రేయోభివృద్ధికిఁ గారణంబుగాదు. ఈ గయ్యాళి సంధ్యావళి నాకాళ్ళంటి నాయాయువుతగ్గించెను. మిగత నీభార్యలువచ్చి నాగొంతుపిసుకుదురేమోయని భయమయ్యెడి, నేఁబోయివచ్చెద.

సంధ్యావళి—ప్రాణనాథా! ఈమోహినీ చర్యలు లోకసామాన్య మానినీ చర్యలకు విపర్యయముగానున్నవి. ఇదినీమానసంబుశోధింప నవతరించిన యవతారకామినిగాని సహజమానినికాదు. కావున ధైర్యమూని కాఁదగిన కార్యంబుఁగావింపుము లెమ్ము

ధర్మాంగదుఁడు—జనకా! ఈకరవారమ్ముగొమ్ము నాశిరమ్మునిశ్చలచిత్తుడవయి ద్రుంపుము. జడియవలదు,

రుక్మాంగదుఁడు—(లేచి కన్నీరుతుడుచుకొని కత్తిచేతనంది నిమీలితనేత్రుఁడై)

ఉ॥ పక్షివరాశ్వ. దీనజనపక్ష, ఖలావళిశిక్ష, యక్షయా,
దక్షిగతప్రపంచ, వరకుంభివరప్రద, రాక్షసాంతకా
రక్షితలోకపాల, మునిరాడ్రతిపోక్షద, నిత్య, వారిజా
క్షేక్షణ, యక్షరాత్మ, భజియింతునుతింతు! రమాపతీనినుఁ॥

(ధర్మాంగదునిఁజూచి) తనయా! వినయవిధేయా! సుగుణసముదయా! నిశ్చలమానసుఁడవై నిలువుము హరిస్మరణచేయుము ఘటికలలో గటికమైన నీతండ్రి నీకంఠమ్ముద్రుంచెదు.

ధర్మాంగ.—తండ్రీ వెఱవకుము. ఈశిరముఁదెగనఱకుము.

ఉ॥ ఓపరమాత్మ, తాపసకులోత్తమచిత్తనివాస, మోక్షవి
ద్యాపరిశోభితాంగ! యమరారి విజృంభణభంగ, దీనసం
తాపనివారకా! భుజగతల్పక! ముక్తిరమాధినాయకా!
నీపద దాసుఁగాఁగొనుము నీరజలోచన! నిన్నునమ్మితిన్॥

(అనుచుఁగేల్మోగిచి) శిరమువంచును.

రుక్మాంగదుఁడు—(కరవాలమెత్తి ధర్మాంగదుని కంఠముపై వ్రేయఁబూనును)

మోహిని— (రుక్మాంగదునికేల్పట్టి) పిచ్చిరాజా: అరకాసుఁజేయుని హరివాసరమునకై సుగుణాకరుని కొమారుని శిరముఁదఱుఁగఁగర వాలమెత్తెదవా? ఇనుపమొలకుఁగాను మేడఁగాల్చెదవా? పరోక్షం బునఁగలుగు సుఖంబతిసందియంబు. ప్రత్యక్షంబునఁగలుగు పుత్ర ఘాతకదోషంబు సిద్ధంబు. వారిదము నీరునమ్మి చెరువునీరు వెలిఁ జల్లుదురా? అపుత్రస్యగతిర్నాస్తి యను ప్రశస్తవచనంబు నీవువినవా? పలయిట్టిదురితంబునకు లొగ్గెదవు? హరివ్రతము మానుము నీపుత్రుని దక్కించికొనుము.

రుక్మాంగదుఁడు—మోహినీ! దుర్గుణగణవాహినీ! నీమాటలు చాలింపుము.

ఉ॥ శాశ్వతంబుగా దతనిశాశ్వతరంబునుగాదు, మానినీ!
నీతరమా నా ప్రతిన నీవొనరించఁగఁ? జాలఁజాలని
చేతలు. శ్రీహరివ్రతముఁజేయక మానను, పుత్రుకంఠముల్
కాతరరాశిక్రింబడి ప్రశస్తముగా నిడఁదప్ప నిత్పుట న్॥

కుటిలాలకా? మాటలాడకు నేదృఢవ్రతిజ్ఞుఁడను నా వ్రతినమాన్ప నైవరితరంబునుగాదు.

(అనుచుఁగరవాలమెత్తి ధర్మాంగదుని శిరముపైఁ వేయ నది సుమహారంబై ధర్మాంగదుని కంఠభూషణమగును).

(విష్ణుప్రత్యక్షమై)

ఉ॥ మెచ్చితి నీదృఢప్రతిన మెచ్చితి నీవ్రతదీక్ష, భూపతీ!
మెచ్చితి నీదుపావనత మెచ్చితి నీబుధమార్గవర్తనల్
సచ్చరితా! నిరంతర యశంబొసఁగూడెను నీకునిద్ధరన్
నిచ్చలువిష్ణు భక్తతతి నీవుశిరోమణివై వెలుంగుమా॥

(అందఱు నమస్కరింతురు)

మోహిని—(నమస్కరించి)

మ॥ అజరుద్రాదిసుర దేవవందితపదా! యామ్నాయ శబ్దాంగదా!
యజునిన్ మానసపుత్రి నే నతనివాక్యంబాచరింపంగ నీ
రజనేత్రా! మహి నీ మహామహునినెంతే బాధలన్ బెట్టితిన్
వృజనాబ్ధిన్ బడిమున్గితిన్ మురహరీ! వీతాఘనున్ జేయుమా॥

మహానుభావా! దేవా! నేనొనర్చిన దోషంబెటుమానునో తెలియదు. ఎటులననురక్షించెదవో యదినీభారము.

శ్రీహరి—మోహినీ! ఈరుక్మాంగదుని హరివాసరవ్రతదీక్ష వసుంధరయందు శాశ్వతంబుగనిలిపిన కీర్తికి నీవుపాత్రురాలవైతివి. ఇందునుండి నీకేపాపంబును రాదు. ఈవ్రతంబాచరించువారు ద్వాదశి దినంబున పాలుమాలి పగలుపరుండినచో వారివ్రతఫలంబు నీవందుదువు సందియంబులేదు. ఇదినావరము.

(రుక్మాంగదునిఁజూచి) రుక్మాంగదా! నీవ్రతచరిత్ర యతిపవిత్రమై యీధాత్రి నాచంద్రార్కస్థాయిగ నిలుచును. నీకుఁగైవల్యంబిచ్చెదఁ నీపుత్రుఁడతిపుణ్యాత్ముఁడు వానికిన్ రాజ్యపట్టంబుగట్టుము

ఈసతి సంధ్యావళి పతివ్రతాశిరోమణియని ప్రసిద్ధిగాంచి మోక్షపదవినందు. నేఁటోయివచ్చెద.

రుక్మాంగదుఁడు— శ్రీహరీ! హృతాఖిలభవఖేదమ్ములు ఆత్మవిద్యా ప్రమోదమ్ములు సంసారపాశవిచ్ఛేదమ్ములు సాధులోకసంవాదమ్ము లు విదూరితసుపర్వానీకవిషాదమ్ములు ఆమ్నాయత్రయీవినో దమ్ములు మునిజనాహ్లాదమ్ములునగు మీపాదమ్ములకు వందనంబాచ రించెద. నిగమస్తుతపాదా! మనుజునకు ముక్తికంటె నిత్యానంద పదవివేఱొద్దియును లేదు. అట్టియానందపదవి నేనందితి ధన్యుఁడనై తి. భక్తపాలా! కృపాలా! గోపాలా! ఈబాలుని పరిపాలన చేయుభారంబునీయది.

ఉ॥ పావనశీవసంబిసుచు బాలునిపాలనచేయుమా హరీ!
భావమునందు నిష్కపటభక్తి స్మరింతును శ్రీపదంబులన్
కేవలదైన్యవృత్తిని నకించనరక్షణశీల! యాత్మవి
ద్యావిభవాశ్రయా! వరదయామయ! మానివ్రదంబుజాలయా!

(అనుచుఁ బునర్వందనమ్ములిడును)

శ్రీహరీ—రుక్మాంగదా! నీకేనందియమునువలదు. ఈబాలుఁడు హరి భక్తుఁడై నాపరిపాలనయందుండు మీకెల్లరకు శుభమగుఁగాత.

మంగళము. పాట.

౨౨ - వ పాట ।

శంకరాభరణము — ఏకతాళము.

శరణు సురపాలా - పరమపురుష సురాసురవరా ।
ధారణీవరా - వారిజాయతాక్ష శరణు - శరణు ॥ పల్లవి ॥
గరుడవాహనా - కరివరపాలనా - కరుణజూడుమా - పురహరవరసఖుడా -
మురహరణ - సారసభవ - నరహరి - నారాయణ ॥ శరణు ॥ ౧ ॥

64 - వ పుటలో (మోహిని నిద్రలేచినట్లు దిక్కులు చూచును)

(ఈ క్రింది పాట పాడనగు.)

౨౪ - వ పాట ।

భూనేత ననువిడిపోయెనుగా - ఆనాటి నుడి యేది - ఆయెనుగా ॥ పల్లవి ॥
మానాథుని రతి - మానీ భూనాథుడు -
బూనెను వ్రతదీక్ష తాన - నొగలబడ ॥ భూనేత ॥ ౧ ॥
మారుని - జనకుని - భూరివ్రతము మాన్పి -
మారుని - కేళిని - బూన - చేయుదువడి ॥ భూనేత ॥ ౨ ॥

(65 - వ పుటలో మోహిని ఈ క్రింది పాట పాడుచు ప్రవేశించును)

(మోహిని ప్రవేశము అనుచోట ఈ పాట పాడనగు)

౨౫ - వ పాట ।

కమాజురాగం — ఏకతాళం.

అవనీధవనే - నారయనైతి సంతసమున మాయలు వలదిక వినుమా ॥
నెమ్మనిదికయిటులేది - రమ్ము వేగ రావు యిలు జేర -
మానహీనత బడి - అనాథను - కావగాను ॥ అవ ॥ ౧ ॥

(67 - వ పుటయందు, రుక్మాంగదుడు సన్నిధి బాధింపకపోయెను)

(రంభ వేరము అనుచోట - మోహిని - రుక్మాంగదులిరు.)

(వీరు యీ క్రింది రెండు డైలాగులు పాడనగు)

౨౬ - వ పాట ।

కాఫీరాగం — ఏకతాళము.

రుక్మా ॥ చానా దీక్ష మానాగలనా - వినుమా ॥ కనుము ॥ పల్లవి ॥
మోహి ॥ వలదా - వాదులాడ న్యాయమా ॥ కలదే నలుము ॥ పల్లవి ॥

పాటలు.

(ఈక్రిందిపాటను నాందిపద్యము ముగిసినవెనుక పాడవలెను.)

పాట॥ ౧॥

నాటిరాగం—రూపకతాళము.

పాహిమాం - గౌరీలోల ॥ పాహి ॥

ఈశ్వరుండవ - నీదు - భజన - సాధించుదుము - నారసమ్మతి

మోక్షపదము - నిచ్చి - వేగ - రక్షించు రామాయీలోల ॥పాహి॥ ౧॥

మునులతోడ - మేము భజన - సదయా నిన్ను వేడిన.

మదినిదిగులు బాపుము - గౌరీ - హృదయములోల త్రిజగములు నేలగ ॥ పాహి ॥ ౨॥

(మొదటిపుట రుక్మాంగదుండు క్రిందిపాటపాడుచు ప్రవేశించును.)

పాట॥ ౨॥

కమాజురాగం—ఏకతాళం.

జ్ఞానసారావినోదా - శుభదా - సురపాలనమోదా - వరద ॥జ్ఞాన॥పల్లవి॥

వినతజననిధానా - విశ్వభావనా - గుణపాలనా - జనార్దనా

దీనావనా - మానావనా ॥జ్ఞాన॥౧॥

నిగమవినుతపాదా - నిన్ను వేడెదా - మదిగోరెదా - ఆరోగ్యదా

ముక్తిప్రదా - బ్రోవ - సదా ॥జ్ఞాన॥ ౨॥

(6 వ, పుటయందు "విశ్వావసుండు" ఇదినాగ్రహచారబలము)

(అనుచోట యీక్రింది పాటపాడవలెను.)

పాట॥ 3॥

కల్యాణిరాగం—చాపు తాళం.

రాజాధిపములారా - శారీరిధర నేను - కరుణబ్రోచి - నను గాంచుమీ ॥పల్లవి॥

అలసితి-ననుమీరు బోలానైయాద్యగ-ఆహా-మీబాధాలు - పలుకు వేడువారు॥ రాజా॥౧॥

ఇదుపుడి ననుమీరు-వేదేద ననిటు-బోలానై-యీవరి - పలుకు వేడువారు॥ రాజా॥౨॥

(9 వ, పుటలో "నాశరీరము నీయధీనము" అని,)

(రుక్మాంగదుడు చెప్పినతోడనే - యీక్రిందిపాటపాడవలెను.)

౪-వ, పాట॥

రాగమాలిక — రూపక తాళము.

కల్యాణగాత్రా - యదవరాధ మేమిటూ - రానా
సేవకుల - యందు మీకు - దూరిసనా ॥పల్లవి॥

నీతోడి - మాటలాడి - నీతటులికతే
చోరుడనీ - చేరినన్ను - తార్కియుల - బెట్టిరి॥ కల్యా॥౧॥

మోహనాంగా - మును నేను - ఓనరించు - కర్మఫలమిది
ద్రోహిని నేను - మూడెనవమతిగను॥ కల్యా॥౨॥

కనదా - కొల్లియూయెషే - వనజాతములనూ
చేకొనబూనిన - మేల్కొని - చోరుడనీ - యెన్నొ రాతిరి ॥ కల్యా॥౩॥

(10-వ పుటలో "చాకలదుర్గడు - దుర్గికినిడైలాగు" దుర్గడు)

("ఏమే పాడుగుడిలో ఏలపడితివే" బసకువెళ్లును.)

(అనుచోట ఈ క్రిందిపాటను పాడనగు.)

౫-వ, పాట॥

హిందుస్తాని తోడిరాగం — త్రిశ్రగతి — ఏకతాళము.

దుర్గ॥ చాలియు రావె - లేవెంయికను చలమువెలనె - గానీవడగ నేలనె -
గుడిఁచేరాగాచోరాడు - చలమువేలనె ॥౧॥

దుర్గి॥ పోర - పోర - పోర - వదర - పొందువదలరా - నాదుపొందువదలరా ఓరి
పొందువదలరా - ఇందు - నేను పొందియుండు పొందువదలరా ॥౧॥

దుర్గ॥ చలమువెల - వలదునీకు - ఫలువతనమిక - ఓసీ - వలువతనమికో
తులువ - తనము - వలదునీకు - చెలువరాయిక॥౨॥

దుర్గి॥ మారితో నపోరలేను - చేరరానురా ఓరి చేరరానురా
వారు - మాటలాడలేను - వదలుమాయిక॥౨॥

(12-వ పుటలో దుర్గినీది తెలుసుకొని మాటలాడుదురు)

(మాధ్వరికి అనుచోట యీ క్రిందిడైలాగు పాడనగు.)

౬-వ పాట॥

రాగము — తాళము

దుర్గడు॥ [illegible]

దుర్గి॥ [illegible]

మారమ్మ॥ సావిత్రిచ్చి పెండ్లిచేసినాను.

దుర్గడు॥ మీసేత నేను జిక్కినాను.

దుర్గి॥ నేనింటనుండ - నేటినుండి.

మారమ్మ॥ పొట్టకేమి తినవలెనండి.

దుర్గడు॥ మీనుండి కష్టమిచ్చిందంటె - ఇలువిడిచి నేనేపోతనంటె॥రు॥

(17-వ, పుటయందు "నారదుడు" యీక్రింది పాట పాడుచు)

(ప్రవేశించును)

౭-వ, పాట॥

మాండ్ రాగం—ఆదితాళము.

నారాయణకేశవా - మురారీహరీ - మురారీహరీ

మురారీహరీహరీ - మురారీహరీ ॥ నారాయణ॥ పల్లవి॥

వారాధీశయనాసీ - నామములనేన్నదగ

వారిజనయనననా కరుణగాంచుమీ ॥నా॥౧॥

(20-వ పుటయందు "నారదుడు నేబోయివచ్చెద" యనిన)

(తోడనే రుక్మాంగదుడు యీక్రింది పాట పాడవలెను)

౮-వ పాట॥

హిందూస్తాని కాపిరాగము—ఆదితాళము.

ముదమందితి మదినేడు చాలా నీదుదివ్యచరితమును - వినుచు॥ ముద॥ పల్లవి॥

భూరిపుణ్యమీవ్రతము - సలుపు, ఘోరపాపములెల్లనడంగు,

ధారణియెల్లన - ధర్మసహితముగు, నీరజనేత్రుని - నితరళభక్తిని ॥ ముద ॥౧॥

(28-వ పుటలో "మోహిని" తండ్రి అని యీక్రింది పాట పాడవలెను)

౯-వ పాట॥

బిలహరిరాగం—ఆదితాళం.

శ్రీపతివ్రతమును - పాపహర గుణసము

గోపములమానుచు - ఉపవసించుము॥ పల్లవి॥

భూపతివ్రతమును - బాపుటసులభము

పాపము - అన్నిముదీ - దోషదతాపము ॥భూ॥ ౧॥

(32-వ పుటలో "రాజేశ్వరుడు" యీక్రింది పాట పాడుచు ప్రవేశించును)

౧౦-వ పాట॥

బేహాగురాగం—రూపకతాళం.

అలికమురయ్యారె - లలనగానము - తానమందిచానసౌఖ్యము॥ పల్లవి॥
వరనిశంబిని - సరసవాహిని - సారమాగననాహా
నీరజాక్షీ చారుగాననిపుణసాటిగాననిలను ॥లలి॥ ౧॥

(39-వ పుటలో "భోగీశ్వరుడు" ఈక్రిందిపాట పాడుచుప్రవేశించును.)

౧౧-వ పాట॥

గౌరీమనోహరిరాగం—ఆదితాళం.

పావనీరథి - ద్రోచూభామినీ ॥పా॥
సారహీనసంసారమేనుబూనీ - జేరాయటవినీ - జేరెఘోరనారి ॥పా॥ ౧॥
కంజలోచనా - తాంచమానము నా - పంచశరుడుతా - బెంచుగాదెబాధ ॥పా॥ ౨॥
భామసన్నిధి - పావములుమాని - ప్రాజ్ఞులనిరిగా - నేమమును బూనీ ॥పా॥ ౩॥

(40-వ పుటలో "సంధ్యావళి" రాజగృహమున ప్రవేశించిన)
(సమయమున - ఈక్రిందిపాటపాడనగు.)

౧౨-వ పాట

బేహాగురాగం—రూపకతాళం.

భయభక్తుల - నయరీతుల - ప్రాణేశవేడుదానను ॥భయ॥ పల్లవి॥
ప్రాణపతి - మీప్రయాణము - నేనుదెలనీతి
కతమేమి - తెల్పగోరితి ॥భయ॥ ౧॥
మీపయన - కారణంబును - దావవలదికా
కావవలదిక - కృపబూనితెల్పగోరితి ॥భయ॥ ౨॥

(41-వ పుటలో "రుక్మాంగదుడు" ప్రయాణమైతిని అని)
(చెప్పినపిదప "సంధ్యావళి" ఈక్రిందిపాటపాడనగు)

౧౩-వ పాట॥

హిందూస్తానితోడి—ఏకతాళం.

చాలునేనునమ్మ నీదువచనమ్ము॥ పల్లవి॥
చాలువలపిరీతి - చాలువిసబోలా ॥చాలు॥ ౧॥
మేలుగనన్నేజోడ - చాలికనాధ, లీలలివి - యేలాకో మేతానైనాథ ॥చాలు॥ ౨॥
లపోడిదినితాళ్కము - దావగనేల, చాలికనునానాథ - చాలుతెలుపుము ॥చాలు॥ ౩॥

(42-వ పుటలో సంధ్యావళీతిల్లుచున్నాను అనిచెప్పినపిదప)

(రుక్మాంగదుడు ఈక్రిందిపాటపాడవలెను.)

౧౪-వ పాట॥

శంకరాభరణరాగము—రూపకతాళము.

సరసిజవదన - సుగుణా - సారసాంగినినునే - గానమున్నమానవాల ॥సర॥ పల్లవి
నారీ - ధర - మరునారి - ననుగూడవే - నినునేనువిడనే
ననవిల్తుకేళిని జేరవేడెద - నానయెలరమ్మ సరస - మానలేను మానినిగను ॥సరసిజ॥ ౧॥

(45-వ పుటలో "మోహిని" ప్రవేశించి ఈక్రిందిపాటపాడవలెను.)

౧౫-వ పాట॥

శంకరాభరణము—రూపకతాళము.

తాళజాలను మారుబారి నేనీవనంబుననే
కుందమారుతములు నన్ను గ్రుందజేసెడునే ॥తాళ॥ ౧॥
రాజమౌళిని నేపుడు గాంతునో - కన్నులారగనే
కౌతుకమునా - కంగుకేసుల నేపుడుదేలుదునో ॥తాళ॥ ౨॥
మల్లెపువ్వులు మావిమొగ్గలు మదినిగలచెదనే
తాళజాలా - తాపమునే - తాళ - నేనిక ॥తాళ॥ 3॥

(47-వ పుటలో "రుక్మాంగదుడు" ప్రవేశించి ఈక్రిందిపాటలుపాడవలెను)

౧౬-వ పాట॥

కల్యాణిరాగం—రూపకతాళం.

కంటినిందు - గుంటనిల్తుని - కన్యకామణినే - రమణినే ॥కంటి॥
కామునికగ్రు కాయను - కన్నులాలరు కాంచనాంగినినే ॥కంటి॥ ౧॥
చంద్రభానిటలతటము - చారుచంద్రికా విలాసము -
సారసారసమారుని ధ్యానము - నలువు కాంతను గాంచు భాగ్యము ॥కంటి॥ ౨॥

౧౭-వ పాట॥

బిలహరిరాగము—రూపకతాళము.

చెలువలమించుల మించునదియె కో - తలుకులకు గ్రహి కో ॥చెలు॥ పల్లవి
హైడిబొమ్మయో - భావజునిబాణమో - బంగరుబొమ్మల మల్లెనేవ్వ మరుకేళియో
నాకసతియో - నాసుకృతఫు - నాయికవ పుష్పలతయో తెలియ ॥చెలు॥ ౧॥

(48-వ పుట - "రుక్మాంగదుడు" కలలాడించెద (అనుచుండగనే).

(నిలుచును) అపుడు మోహిని ఈక్రిందిపాటపాడవలెను)

౧౮-పాట ॥

ఆరభిరాగము - ఆదితాళము.

ఈశనిన్ను వేడుదాన - పావనాశ శ్రీశనుత
కల్మషపాశబాధకనక - కరుణగాంచుమీ ॥ ఈశ ॥ ౧ -
నాగభూషణ - నందివాహన - నదజనార్తిహరణ - నగజ
నాథనిన్ను వేడెదనే - నన్ను బ్రోవుమా ॥ ఈశ ॥ ౨ ॥

50-వ పుటలో - మోహిని సార్వభౌమా భూపాలురు దైవసములు)
(అనుచోట ఈక్రింది పాటపాడనగును.)

౧౯-వ పాట ॥

మోహనరాగం - రూపకతాళము.

భూపతివినుము - వినిచెదనా - భువివార్త తెల్లనీవు - పొందుగాను
నెయ్యుదిగను ॥ భూప ॥ పల్లవి ॥
పుడమిపాల - అజు పుత్రిని - పుడమిన్నీగన - మదినెంచి
అడవిచేరి మృదునిపూజ గడుపుదాన కాలమెల్ల ॥ భూప ॥ ౧ ॥
కమలజానీ - సమయమున - విమలమతిని - మునదాన
వనియెదను - జనపాల - జననభూమి కేగుదాన ॥ భూప ॥ ౨ ॥

(51-వ పుటలో "మోహినీ రుక్మాంగదులు" రుక్మాంగదుడు దుఃఖాంబుధి,
(లో మునుంపకమునుచోట - ఈక్రిందిలాగుపాడనగు.)

౨౦-వ పాట ॥

హంసధ్వనిరాగము ఆదితాళము.

రుక్మా॥ నాపదయుగమును - మనవిని వినినను ॥ పల్లవి ॥
సూ - నా - బాణా - సుమశరవిశతిని సోలయుచు నలనీతి ॥ చాన ॥ ౧ ॥
మోహి॥ సూనశరతనూ - సురసతి వలపుట ॥ పల్లవి ॥
సూ - నా - బాణా - సుదతులగనుగొని-సొలతనువలపుట ॥ సూన ॥ ౧ ॥
రుక్మా॥ కామునిచలమిటులగును - కలచినమునగలనా కలయపగజగమునాయ
కనుగొనకరుణా - కనుగొనకలికిరో ॥ చానా ॥ ౨ ॥
మోహి॥ భూపతి కాతమదియగునా - పురుషుల కిదితగునా
భువినెలతలుకలవా - దివిజులవలపుల్ దిటము తెమదిగను ॥ సూన ॥ ౨ ॥

రుక్మ॥ మారుడను - కలతలిడుచు - కారించగా - భరమునిలువగా
భామిని - మారుకేళినను - మారిమిగా గలందు - చేరవె
కోరిన కోరికలారగ ॥చాన॥ 3॥

మోహి॥ భూపాల - పురుషులునుడికా పాడ - కలరపురమునిగా
జూడగ - పాపకోటములు - పార్థివాసులని ప్రాజ్ఞులు
- కల్కి - కల బాములుచాలిక ॥సూన॥ 3॥

(56-వ పుటలో "రుక్మాంగదుడు" ప్రాణరక్షణ పుణ్యంబుగా నుము)

(అనుచోట మోహిని ఈ క్రింది పాట పాడదగును.)

౨౧-వ పాట॥

మాలకంస్ రాగం—త్రిశ్రగతి తాళం.

మోహనాంగా నాదు - ముదాముగనే - మానసాము చాలా॥
ముదాముగనే - మానసాము చాలా॥
ఇహలోకా సౌఖ్యమూనోం ముదాముగనే మానసాము చాల ॥౧॥
మీరకనీమాటలను - సారసనేత్ర - చారుతరో - సారా, ముదముగనూ -
వినుమనవి - అనామయ - మీరకువచనము, మనమున - మానధనా - లాలింపుము
లోలాధికలీలా, ముదాముగనే॥ మానసాము చాలా॥ ౨॥

((58-వ, పుటలో మోహిని భూకాంతుని గూడెద అనుచోట)

(ఈ క్రింది పాట పాడదగును.)

౨౨-వ పాట॥

బిలహరి రాగం—త్రిశ్రగతి తాళం.

మాపెదనా సాహసము - బాపెదనూ - హరివ్రతము -
కానికాని - కార్యములా - కదువడగను జేయుదునూ ॥మాపె॥ ౧॥
మీరిన మారురూపుని - కూడెదనా కోర్కెదీర
ధీరుచేరి - మారుకేళి - గోరదనాతమీర ॥మాపె॥ ౨॥
ధీరుని - మానసంబును - నీద్వైదనాదిమ్ము-చేరా
భూరిధైర్యసారపెల్ల - ఓర్పెదనాక్షితిమీర ॥మాపెద॥ 3॥

(59-వ, పుటలో, సంధ్యావళి - నాహృదయేశుని సతదో)

(మునీ చేయు భారంబునియ్యది అనుచోట ఈ క్రింది పాట పాడదగును.)

రుక్మా॥ కనుమా చెలింక - వినుమా పలుకు - తనుమానీవిపుడికి -
వనజాయతాక్షు వాసరమ్ము - వమ్ముగాదు వలదిక పలుకులు ॥ చాలా ॥ ౧ ॥

మోహి॥ వలదీపలుకు - చెలిపీనులకు - ముఖుకురై - అయింతు
వెలలేనిమారు - కేళిలోన - మానమూన - కలపుమనసుపడి ॥ వల ॥ ౧ ॥

రుక్మా- వారిజాక్షీ - వారిజాక్షు - వాసరమ్ము - వదలపలుకకు
భూరిపుణ్యకారి శ్రేయస్సారమైన వ్రతదినమిదిగను ॥ చాలా ॥ ౨ ॥

మోహి॥ హీనదీక్ష - పూనవేల - మానహీన - వలదువ్రతమును,
పూనబాలా - కేళిలోన - మానమూన కలపుమనసుపడి ॥ వల్లది ॥ ౨ ॥

రుక్మా॥ ఏలనన్ను - చాలదూఱ - పాలుమాలి పలుకవే కలికిరో -
చాలుచాన - మేలుకాన - జాలమేల - వనమికవిడదికి ॥ చాలా ॥ 3 ॥

మోహి॥ కాలకంఠప్రమోలనీవు - కావరాన పలికినపలుకులు -
పోలునేరా - పాలుమాలి - బొంకుచేయ కలుషముగదయది ॥ వల ॥ 3 ॥

౨౭ - వ పాట॥

మోహనరాగం—రూపకతాళం.

రుక్మా॥ కోమలాంగి కరుణగాంచుమా -
కోరుకోర్కెలెల్లదీరు - కోమలినను కరుణగనుము ॥ కోమ ॥ ౧ ॥

మోహి॥ కోమలాంగ - కరుణగాంచుమా,
కోరినిన్ను వేడుదాన - కోర్కెమీర రాముచేవే ॥ కోమ ॥ ౧ ॥

రుక్మా॥ కాంతరో - ప్రేమికోర్కెద - చింతను జేరకు - సంతసముందుము ॥ కోమ ॥ ౨ ॥

మోహి॥ కంతుని - కేళిని - నెంతయు వదలను సంతసముందగ ॥ కోమ ॥ ౨ ॥

రుక్మా॥ చేడియ - నేడిది శ్రీహరి వ్రతమును జేయకమానను ॥ కోమ ॥ 3 ॥

మోహి॥ భూపుడ - నేడిక - హరుని వ్రతమును - సలుపకవదలను ॥ కోమ ॥ 3 ॥

రుక్మా॥ మూఢమెూ రాత్రులు వీడుము నన్నును గూడెదవీధ్యకను ॥ కోమ ॥ ౪ ॥

మోహి॥ మూఢగుని మిసములైనను - నిన్ను నే - గూడకవదలను ॥ కోమ ॥ ౪ ॥

(69 - వ పుటయందు "సంధ్యావళి" అన్న మోహిని)

(యని ఈక్రింది పాటపాడవలెను)

౨౮-వ పాట॥

బేహాగురాగం—రూపకతాళం.

తగునే దోషమిది - తగువా - యిటు - మాట - లాడగ ॥ తగు ॥ పల్లవి ॥

మానవాధినాథు జేరి - మాన్యమె యిటులనీవు -
మాటలాడుచు - మానసంబును - లోటుపడ - జేయగ ॥ తగు ॥ ౧ ॥

వారిజాక్షు - వాసరమ్ము - వమ్ము నేయ - హితము గాదు -
సారసాక్షిరో - భూరిపాపము - గోరా నేల - నీవు ॥ తగు ॥ ౨ ॥

(71 - వ పుటలో "మోహిని" "ఛీయన్న కడము రాగము)

("నేయుదురా" యనుచోట రుక్మాంగదుడు)

(మోహిని 'సంధ్యావళి' ఈ క్రింది డైలాగు పాటపాడనగు.)

౨౯-వ పాట॥

మాండ్ రాగం—ఏకతాళం.

రుక్మా॥ వలదూ - పొగురు - వచనములాడ - చాలునిల్పుము నీవిరసములు
వెల్లరు - నారి - నన్ను వదలుచు - దండించెదననుమా - నిన్ను ॥౧॥

మోహి॥ అగురాభూప - తగుర - ధరాప - భూమిత స్త్రీ నీవని తెలిసె
నేరని నారి మానధనహరా - చాలుర నీహితము చాలూ ॥౧॥

సంధ్యా॥ పతిని - నీవిటులాడపోలునె - పాతకము కాదె - నారీ - భూరి ॥౧॥

రుక్మా॥ చలము వలదు - కులువరోసెదు - మేలాయాగతి మాటలు పలుక
చాలునెవెళ్లుము నన్ను వదలుచు - శిక్షించెదననుమా - నిన్నుగ ॥౨॥

మోహి॥ అగురా తెలిసెను - నీదురీతి - సత్యవిహీనుడవు - నీవు ॥౨॥

(72-వ పుటయందు "సంధ్యావళి" మోహినిని నిందించును)

(నవ్వుచు సంధ్యావళి ఈ క్రింది పాట పాడనగు.)

30-వ పాట॥

కాపిరాగము—ఆదితాళం.

ఇటు మాటలాడ నేలనే - కాంతా పల్లవి॥

పారిజాతమువాసనా - మాధురీమా - ఘనమ్ముగ
మీరరాదు శ్రీహరీ - భూరిదీక్ష - మానరాదు ॥ ఇటు ॥ ౧ ॥

భూమిపాలు - సోమును - భూమిని - వితావిత -
నమ్ము నేయబోలునే - ప్రేమమీరగానారాదె ॥ ఇటు ॥ ౨ ॥

(72-వ, పుటలో సంధ్యావళి మందిరమ్మునను)

(బొమ్మనుచోటు యాక్రిందవిధముగా పాటపాడవలెను.)

3౧-వ పాట॥

రాగము - త్రిశ్రగతి ఏకతాళము.

మోహి॥ పాటుకు తటుకు మాటు లుడుగు.
కటుకులిటుల నాడకుము ॥ పా ॥ పల్లవి ॥

సంధ్యా॥ కుటిలగతి యిటుపలుక - కటకవక్ష చేటుగును ॥

మోహి॥ అటమటలను యిటుల జేసి - నటియింపగ నీకునగు
చటిమపటిమ మాటుబిని - దిటామును మానుదునే -

సంధ్యా॥ కటకటయిటు కటిక దాన వగు గీల చాలువలదు
దిటముమాని దయనుబూని యొప్పులైనమ కాపురుమమ్ము ॥

(78-వ పుటలో, మోహిని అదియేనాకుముఖము అనుచోట)

(రుక్మాంగదుడు క్రిందిపాట పాడవలెను.)

3౨-వ పాట॥

సురటిరాగం - చాపు తాళం.

సుదతీరో - రమణి - తరుణి - శుకవాణి -
మదనునలివేణి ॥ సుద ॥ పల్లవి ॥

వనితా - ఏకాదశీ - వ్రతదిన మిదికనూ -
మనవీనివినావె - మానినియికను ॥ సుద ॥ ౧ ॥

అంగాన - నీవునా అంగాముదా కాదు -
మంగళాంగునిభూరి మాన్యాపు దినమిది ॥ సుద ॥ ౨ ॥

(74 - వ పుటలో “మోహిని” నాట్యమాడు తరుణము)

(నీచేతులార నీఖడ్గమున - నాయెదుటద్రుంచు)

(అను అనుచోట సంధ్యావళి ఈక్రింది పాట పాడవలెను)

33-వ పాట॥

హిందుస్తాని కానడరాగము   తాళము.

చాలు - చాలె - చాండాలి - చాలఘాతకీ ॥ పల్లవి ॥

చాలునీల - బాధలిడ - పాతకీ - వలదూ ॥ ౧ ॥

ఏమిపాపమున్నాదయ్యా - చేయానీకును -
క్రూరురాలా కోమాలుని - గొంతేల - తరగా ॥ చాలు ॥ ౨ ॥

(76 - వ పుటలో “సంధ్యావళి” చెరుకువిల్లియ్యనని)

(వ్రేళ్లతో నలుపనగు నాయనుచోట - మోహిని - సంధ్యా)

(వరుసబిరువురు, ఈక్రిందిరైలాగుపాట పాడవలెను.)

34-వ పాట

యమన్ కల్యాణిరాగం త్రిశ్రగతితాళం.

మోహి॥ భద్రమునీవు - భద్రమునీవు - భయము విడిచి వదరకు ॥ వదరకు ॥ పల్లవి ॥

సంధ్యా॥ చెల్లునీకు - చెల్లునీకు - చెలియనీకు - చెడుగులు వెడగులు ॥ పల్లవి ॥

మోహి॥ ధారణిసేత - సూనునిజంత - కారణమాయెను - నిజముగ
మారునేలనన్నను - సారసాక్షికెన్నెను ॥ భద్ర ॥ ౧ ॥

సంధ్యా॥ ధారుణిసేత - మారునివలెనై - జేరినన్నాదానినై -
ప్రారహేమపుత్రుని - గారవించనన్నని ॥ చెల్లు ॥ ౧ ॥

(77 - వ పుటలో - రుక్మాంగదుడు “పితృవాక్యోల్లంఘన మేతము)

(సునాయనచోట - ఈక్రింది పాటపాడవలెను)

౩౭-వ పాట॥

భీమపలాసరాగం - రూపకతాళం.

మాతపితు - మాటరీతి - మనమునాను - పూనగా -
ఘనమార్గమును - వీడి - అనూనయాని వదలా ॥ మాత ౧ ॥

మానసేవారిని - సూనుప్రేమనూ - బూని -
మానవేలహీనరీతి - కనావె పుణ్యమార్గము ॥ మాత ॥

(78 - వ పుటలో ధర్మాంగదుడు - నాశరంబు క్రమంచుటకు చింతించనేల)

(యనుచోట - ధర్మాంగదుడు ఈక్రిందిపాట పాడవలెను)

౩౮ - వ పాట॥

రాగము—తాళము.

నాయన - యేమిది కననరిది - తనయుని మనవిని వినుమిక ॥ నాయ ॥ పల్లవి ॥

తనువుల్ నిత్యమె ॥ తగదిది వెసనము

కానావె - ధర్మము - కాయము - హేయము లెమ్మిక ॥ నాయ ॥ ౧ ॥

సతమె - రాజ్యము - సతమె - విడిముడి -
చాలిక - వాలున - నీనుడుకంత మున్ద్రుంపుము ॥ నాయ ॥ ౨ ॥

(80-వ పుటలో ధర్మాంగదుడు "జనకా ! ఈవ్యసనంబుమానుము")

(ధైర్యము బూనుము అనుచోట ధర్మాంగదుడు ఈక్రిందిపాట పాడవలెను.)

౩౯ - వ పాట॥

రాగం—ఆదితాళం.

భూపాలా - పుణ్యపథమేలవదాలా
పుణ్యపథమేలా - వదలా ॥ భూ ॥ పల్లవి॥

తనయునంచు తగనిప్రేమా
తాల్పగనదియేలా ॥ భూపాల ॥ ౧॥

సత్యగనగుణా తత్వముదారి
[illegible] - [illegible] ॥ భూపాల ॥ ౨॥

(౪౧-వ పుటలో "రుక్మాంగదుడు" కత్తిపారవైచును అను)

(చోట రుక్మాంగదుడీ క్రిందిపాట పాడనగు.)

౩౮-వ పాట॥

సురటిరాగం—చాప్ తాళం.

మనవినివినవె - మానవె పాపబుద్ధి మదినిదయబూని ॥ మన ॥ పల్ల॥

మానిని పుత్రుని - మహిమనసీవె॥ మన॥ ౧॥

నినుజూచిభూతగా - గనుగొనుతనయుని

మనమునమానిని గనుమా - ప్రేమనుబూని॥ మన॥ ౨॥

కలఁడేక పుత్రుడు - కలికిరోయనఘుఁడు

చలమిటువానిపై సలుప నేలనె॥ ౩॥

(౪౩-వ పుటలో మోహిని ధర్మాధర్మంబులు దెలయుమెటుల?)

అనుచోట సంధ్యావళి ఈక్రింది పాటపాడనగు.)

౩౯-వ పాట॥

తాళం—రూపకతాళం.

సారసాక్షి భూరిదయా, పరతనుతుని బ్రోవు

నేరమేమి - నేయదయొ - నిండుదయాగనుము వాని బ్రోవా॥ ౧॥

మదిరాక్షి సాదరతా - మదిగని పుత్రుని - బ్రోవుమునీ

పదముల నెబడెద - నిండుదయాగనుము వాని ॥ ౨॥

కలడేక పుత్రుడయొ - సులలితా - గాత్రుడ బ్రోవవె - నీ

పదముల నేబడెద (నిండుదయాగనుము వాని) ॥సార॥ ౩॥

సుతుభిక్షమివ్వమని - సతినిను వేడెద - బ్రోవవెనీ - పదముల నేబడెద

(నిండుదయాగనుము వాని) సారసాక్షి ॥౪॥

(౪౫-వ పుటలో "ధర్మాంగదుడు" తండ్రి వెలివడుము ఈశిరము దెగనరుకుము)

(అనుచోట ధర్మాంగదు డీక్రిందిపాట పాడనగు.)

౪౦-వ పాట॥

మాలకంస్ రాగం—ఆదితాళం.

శంభో - సుఖసదనా త్ర్యంబక - సకలశివకరా సుగుణనిధానా ॥శంభో॥ పల్లవి॥

అమరేశ్వరనుతచరణా - గుణ - గణగానా - మునివరధ్యానా

సుఖకర - శర్వా - సతతము మనాంబుజంబున భజింతు - నేనద ॥శం॥ ౧॥

విశ్వేశా - శుభంకరా - సురేశ్వరా - సదాశివా -

సుగిరా - ముఖరా - సుఖదా - వరదా - హరా - పరాత్పరాభిమావరా -

త్ర్యంబక - సకలశివకరా సుగుణనిధానా ॥శంభో॥ ౨॥

(13-వ పుటలో రుక్మాంగదుడు ఈ మహామహుని కెంతయపకారమొనర్చిన
వారమైతిమి యనుచోట ఈ క్రింది సీసపద్యము చెప్పనగు.)

సీ॥ హరిపూజ సలుప నేనటించిన సాహ్ర
ములను దెప్పింపంగ తలచితేల?
తలచితిపో, యేల జలజ సహస్రముల్
దినము నొక్కొక్కటిగ కనఁగతగ్గ?
తగ్గనుపో చోరు దండింపనేనేల
బట్టి తెండని యాజ్ఞ భటుల కిడితి?
ఇడితినిపో యాజ్ఞ జడమతులై వారు
గంధర్వపతిఁబట్టి కట్టిరేల?

గీ॥ బట్టి కట్టిరిపో యెంత పట్టువిడక
గర్వమతిని విమానంబుఁ గాల్చిరేల?
ఎంత యపచారమొనరించితి ఘనునకు
పుడమిఁ లేదయ్యె నొకఁడేని పుణ్యమూర్తి!

(67-వ పుటలో "మోహిని" వలదీ వ్రతము లెమ్ము)
(అనుచుఁ గేలుబట్టియీడ్చును అనుచోట యీ క్రింది పద్యము చెప్పనగును.)

ఉ॥ అందఱికంటె నన్నిటుల నారడి పుచ్చుట మానఘాతకా
ముందవివేక - మానుమిఁక మాధవవాసరభీతి; లెమ్ము నా
పొందెడబాయఁ జూచినను బోవఁగనివ్వను; మానసా
నందము ముక్తి, దానికిని, నారి నిజమ్ముగు దారి, యూరయా!

జయశంకర్ అండ్ కో—విశాఖపట్టణము.

ఆర్యులారా,

జయశంకర్ అండు కంపెనీని నా మామగారైన ఉప్పల శ్రీ శ్రీ వీరన్న శ్రేష్టిగారు 1906వ సంవత్సరమునుండి 1940వ సంవత్సరం. వరకు మదరాసులో నడిపించిరి. అటుపిమ్మట నా భర్తగారగు ఉప్పల శ్రీ శ్రీ ఎతిరాజుగుప్తగారు బెజవాడలో యింతవరకు జరిపి యిటీవల కాలము చేసి నందున పరిస్తితుల ననుసరించి జయశంకర్ అండ్ కంపెనీని యీ క్రింది చిరునామాకు మార్చబడినది ఈకంపెనీలో సరసమైన వెలలకు దొరకు అమూల్యమైన ఎన్నో గ్రంథములను యీక్రింద చెప్పబడినవి యు యింకాయితరములైన ఉపయోగకరమైన పుస్తకములు అనేకము లు గలవు దయచేసి కోరువారు యీక్రింది చిరునామావద్ద తెలుసు కొనవచ్చును.

పురాణములు :— ఆగ్నేయపురాణము, కల్కిపురాణము, బాలరామాయణములు, మత్స్యపురాణము, యింకా ఇతరములు.

వైదిక గ్రంథములు—: ఆబ్దిక మంత్రములు, 360 వ్రతములు, ఋగ్వేద సంధ్యావందనములు, నిత్యకర్మాష్టకము, యాజ్ఞవల్క ప్రయోగ చింతామణి, రుద్రనమకచమకము, సూర్యనమస్కారము యి॥.

ధర్మశాస్త్రములు:— నిర్ణయసింధు, త్రివర్గప్రదీపిక, శాంతికమలాకరము ఇంకా ఇతరములు.

స్తోత్రములు:— కృష్ణలీలాతరంగిణి, కృష్ణకర్ణామృతము, దేవీస్తోత్రకదంబము, తిరువాయిమొళి, ధ్యానామృతము, నీతి శాస్త్రము, ముముక్షుపడి, రామ కర్ణామృతము ఇంకా యితరములు.

సహస్ర నామములు:— అష్టోత్తర శతసహస్ర నామ కదంబము, అన్నపూర్ణ, ఆంజనేయ, రామ, లక్ష్మి, లలితా వగైరా.

దండకములు:- దండకత్రయము, రామ, కృష్ణ, శివ వ॥

నక్షత్రమాలికలు:— నైషద నక్షత్రమాలిక, జ్ఞాన ప్రసూనాంబ వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బురుపేట. విశాఖపట్నము.

మంత్రతంత్రములు:— మంత్ర రత్నాకరములు, మళయా
ళమంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్క
వేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత
ముముక్షుజనకల్పము, భంవాలుసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత
సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్ర
ములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:— ఆంధ్రనామ సంగ్రహము,
ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రబోధిక వగైరా.

ఆంధ్రగ్రంథములు:— అపూర్వ సంఘసంస్కరణము, భార
తము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమం
జరి, శృంగారకంఠాభరణము, శృంగార రసాలువాలము, శృంగార సావిత్రి వ

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కా
గుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు,
టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కా
రామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు ప
ర్ల కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలామైనావతి, రాజమండ్రి
బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు
దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూ
హల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రావధానులు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నో వందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అధ్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, వంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర. రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట. మేలుకొలుపులు. విచిత్ర విడికథ నవాలు. లడ్డూ. పకోడి సంవాదం చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్ధ సారసంగ్రహము. గానవిధ్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైద్య గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేయఔషధయోగములు. వైద్యనిఘంటువులు. శుశ్రుతశారీరస్థానం చెన్నపట్నం. రాజమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంథములు చాలకలవు.

జ్యోతిషగ్రంథములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

ఆట్టలు, పాకశాస్త్రములు, ఫారుసలు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము 2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము 1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమను పుట్టుమచ్చల ఫలము 0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము 0-8-0
రసయోగ రత్నాకరము 2-0-0
సుశ్రుత శారీరస్థానము 2-8-0
సర్పశాస్త్రము 0-8-0
షర్బత్ పాక రత్నావళి 0-6-0
సహదేవ పశు చికిత్స 0-6-0
వైద్య శతశ్లోకి 0-4-0, 0-6-0
అనుపాన మంజరి 0-8-0
నాడీనిదానము తాత్పర్యం 0-4-0
నాడీజ్ఞానము 0-4-0
బ్రహ్మవిద్య 0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము 3-0-0
సీతారామాంజనేయ సంవాదము
సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థ సమన్వితము వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము 5-8-0
ధ్యానామృతం 0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట రాజము 1-8-0
అభ్యాసన చక్రము 0-4-0

వేదాంత భక్తికీర్తనలు 0-1-0
యాజుషప్రయోగ చింతామణి 2-0-0
వ్రతచూడామణి 2-0-0
సకల మంత్రోపాసనక్రమము 0-6-0
దేవీస్తోత్రకదంబము 0-8-0
శివస్తోత్రామృతం 0-4-0
కవిచౌడప్ప శతకం 0-2-0
కల్కిపురాణము 0-12-0, 1-4-0
తెనాలిరామలింగని కథలు 0-4-0
రంగదాసు భజన కీర్తనలు 0-4-0
సుశీల మైనావతి 0-8-0
మరకతవల్లి 0-10-0
శమంతసేన 0-4-0
దొరికితివిరా దొంగ 0-6-0
నేనే దొంగను 0-8-0
విషాద వాసంతిక 0-6-0
వలపుల మడుగు 0-4-0
శకుంతల జనన నాటకం 0-8-0
వైకుంఠ మహాత్మ్యం 0-8-0
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం 0-12-0
కపటవేశ్యా నాటకం 0-10-0
మైరావణ నాటకం 0-8-0
ధర్మాంగద నాటకం (పాలుట్ల) 0-6-0
ఉషా నాటకం (తిరునగరు) 0-4-0
వీరభద్ర నాటకం త్వరకవి 0-10-0
పడకటింటి రహస్యాలు 1-0-0

ఇంకా అనేక రకములు గలవు.

☞ కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బురుజుపేట, విశాఖపట్నము.

నవీన ప్రింటర్సు. విశాఖపట్నం. 9-11-51